మీ గళం.. మా కలం...!

# నమస్తే హైదరాబాద్

www.namasthehyderabad.in

తెలుగు దిన పత్రిక

రంగా రెడ్డి సంపుటి : 13 సంచిక :323 ఎడిటర్: గొడిశాల సోమయ్య బుధవారం 23-04-2025 పేజీలు :8 వెల : 3 రూ

విలేకరులు కావలెను

నిత్యనూతనంగా వెలువడుతూ విశేష ప్రజాధరణ పొందుతున్న నమస్తే హైదరాబాద్ తెలుగు దినపత్రికకు తెలంగాణ రాష్ట్రం లోని అన్ని జిల్లా, మండల కేంద్రాలలో విలేకరులు కావలెను

సీనియర్‌లకు ప్రాధాన్యం కొత్తవారికి అవకాశం

Ph: 9912580066

## లోకల్ బాడీ ఎమ్మెల్సీ ఎన్నికకు ఏర్పాట్లు పూర్తి

హైదరాబాద్, ఏప్రిల్ 22: హైదరాబాద్ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు పూర్తి అయ్యాయి. రేపు (బుధవారం) ఉదయం ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 వరకు పోలింగ్ జరుగనుంది. బ్యాలెట్ పద్ధతిలో ఎన్నికల జరుగనుంది. ఏప్రిల్ 25న (శుక్రవారం) కౌంటింగ్ జరుగనుంది. జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలోనే పోలింగ్, కౌంటింగ్ నిర్వహించనున్నారు. కౌంటింగ్ కోసం ఓ మైక్రో అబ్జర్వర్, ఓ కౌంటింగ్ సూపర్‌వైజరు, ఇద్దరు సహాయకులతో ఓ బృందాన్ని నియమించారు. ఎన్నికల కోసం జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో రెండు పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఒకటి కార్పొరేటర్లకు, మరొకటి ఎక్స్ ఆఫీషియో సభ్యులకు పోలింగ్ బూత్‌లను ఏర్పాటు చేశారు. హైదరాబాద్ స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎంఐఎం, బీజేపీ పార్టీలు పోటీలో ఉన్నాయి. ఎంఐఎం అభ్యర్థిగా మీర్జా రియాజ్ ఉల్ హాసన్, బీజేపీ అభ్యర్థి గా గౌతమ్ రావు బరిలో ఉన్నారు. హైదరాబాద్ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటర్లుగా హైదరాబాద్ జిల్లాకు చెందిన జీహెచ్ఎంసీ కార్పొరేటర్లు, ఎక్స్ ఆఫీషియో మెంబర్స్‌గా జిల్లాలోని ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. మొత్తం ఓటర్లు 112, కార్పొరేటర్లు 81,ఎక్స్ ఆఫీషియో సభ్యులు 31 మంది ఓటు వేయనున్నారు.





# హైదరాబాద్ లో గ్లోబల్ సదస్సు

గతేడాది హైదరాబాద్ నగరంలో దేశంలోనే తొలిసారిగా గ్లోబల్ రైస్ సమ్మిట్-2024 నిర్వహించిన సంగతి తెలిసిందే. మరో అంతర్జాతీయ వేడుకకు తెలంగాణ ముస్తాబవుతోంది. ఏప్రిల్ 25, 26 తేదీల్లో హైదరాబాద్ నగరం 'భారత్ సమ్మిట్ 2025'కి వేదిక కానుంది. ఈ ప్రతిష్ఠాత్మక సదస్సుకు దాదాపు 100 దేశాల నుండి 450 మందికి పైగా ప్రముఖ ప్రతినిధులు హాజరుకానుండటం విశేషం. ఈ చారిత్రాత్మక సందర్భాన్ని పురస్కరించుకుని.. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒక ప్రత్యేక వీడియో సందేశం విడుదల చేశారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన సందేశంలో.. "భారత్ సమ్మిట్ ద్వారా శాంతి, న్యాయం పట్ల భారతదేశం యొక్క గొప్ప వారసత్వాన్ని ప్రపంచానికి తెలియజేయబోతున్నాం. ప్రపంచవ్యాప్తంగా న్యాయాన్ని అందించడంలో తెలంగాణ రాష్ట్రం వేస్తున్న ఒక ముఖ్యమైన అడుగుగా ఈ కార్యక్రమ నిర్వహణను మేము భావిస్తున్నాము. ప్రపంచంలోని మేధావులు, థింక్ ట్యాంక్‌లు, సమాజంలో మార్పు తీసుకురావడానికి కృషి చేస్తున్న నాయకులు అందరూ ఒకే వేదికపైకి రానున్నారు. నిరంతరం చైతన్యంతో నిండి ఉండే హైదరాబాద్ నగరంలో 'భారత్ సమ్మిట్' నిర్వహించడం మాకు ఎంతో గర్వకారణం" అని పేర్కొన్నారు.


ఈ సమ్మిట్‌ను అలీన ఉద్యమానికి పునాది వేసిన చారిత్రక బాండుంగ్ సమావేశం70వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహిస్తున్నారు. అలీన ఉద్యమం ప్రపంచ శాంతి, సహకారం, స్వతంత్ర విదేశాంగ విధానాలను ప్రోత్సహించడంలో కీలక పాత్ర పోషించింది.



## కర్ణాటక కుల గణనపై గందరగోళం..

భారతీయ జనతా పార్టీ మత రాజకీయాలు చేస్తుందని పదే పదే ఆరోపించే కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, ఎన్నికల్లో ఆ పార్టీని ఎదుర్కోడానికి 'కులం' ఆయుధంగా మార్చుకున్నారు. ప్రత్యర్థిని గాయపరచాల్సిన ఈ ఆయుధం కాంగ్రెస్ పార్టీనే ఇరకాటంలో పడేస్తోంది. ఇందుకు కర్ణాటకలో జరుగుతున్న పరిణామాలే ప్రత్యక్ష ఉదాహరణ. 2024 లోక్‌సభ ఎన్నికల సందర్భంగా రాహుల్ గాంధీ 'జిత్నీ ఆబాదీ ఉత్నా హక్' (ఎంత జనాభా ఉంటే అంత వాటా) అనే నినాదాన్ని ఎత్తుకున్నారు. కుల గణన ఆధారంగా రాజకీయ ప్రాతినిధ్యాన్ని అందించాలనే ప్రజాదరణ పొందిన వాగ్దానాన్ని ముందుకు తెచ్చారు. ఈ వ్యూహం తెలంగాణలో అటూ ఇటుగా అమలైనప్పటికీ, కర్ణాటకలో మాత్రం రాజకీయ గండంగా మారింది. కర్ణాటకలోని కుల గణన నివేదిక చుట్టూ జరుగుతున్న వివాదం కాంగ్రెస్ అగ్రనాయకత్వానికి పెద్ద తలనొప్పిగా మారింది. కర్ణాటకలో కుల గణన అంశం ఈనాటిది కాదు. 2013-18 మధ్య సిద్ధరామయ్య ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో సామాజిక-ఆర్థిక సర్వే రూపంలో ప్రారంభమైంది. అయితే, ఈ అప్పుడు తయారైన నివేదిక రాజకీయ కారణాల వల్ల దాదాపు దశాబ్ద కాలం పాటు అటకెక్కింది. 2024లో రాహుల్ గాంధీ లేవనెత్తిన నినాదంతో ఈ నివేదిక మళ్లీ రాజకీయ చర్చల్లోకి వచ్చింది. అయితే ఇది సామాజిక సంక్షేమ సంస్కరణల కంటే ఎన్నికల

## గద్దర్ తెలంగాణ చలనచిత్ర అవార్డులు..



హైదరాబాద్: గద్దర్ తెలంగాణ చలనచిత్ర అవార్డులు సినీ నిర్మాత దిల్ రాజు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క (మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆధ్వర్యంలో .. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచనల మేరకు.. జూన్ 14న భారీ స్థాయిలో ఈ అవార్డుల వేడుక జరగనుంది. మంగళవారం నుంచి జ్యూరీ సభ్యులు సినిమాలను చూసిన అనంతరం ఎంపిక చేస్తారు. ఈ సందర్భంగా మంత్రి కోమటి రెడ్డి మాట్లాడుతూ.. జూన్ 14న హైటెక్స్‌లో గద్దర్ అవార్డుల వేడుకను జరపనున్నట్లు చెప్పారు. తెలంగాణా రాష్ట్రంలో మొదటిసారిగా గద్దర్ పేరుతో అవార్డులు ఇస్తున్నామని చెప్పారు.తెలంగాణా రాష్ట్రం ఏర్పడిన తరువాత తొలిసారిగా జరగనున్న అవార్డుల వేడుకని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. దురదృష్టం .. దశాబ్దకాలంలో ఎలాంటి అవార్డులు పోత్సాహకాలు సినీ పరిశ్రమ చూడలేకపోయిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం సినీ పరిశ్రమను ప్రోత్సహించిందని, ఎక్కడో ఉన్న సిని పరిశ్రమను ఇక్కడకు తీసుకురావటం.. ఫిలింనగర్

2లో

# రాహుల్ లేఖ.. రేవంత్ స్పందన ఇదీ

హైదరాబాద్, ఏప్రిల్ 22: ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ లేఖపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించారు. రాహుల్ ప్రేరణ రేకెత్తించే ఆలోచన తనని కదిలించిందని ట్విట్టర్ ద్వారా సీఎం తెలిపారు. రాహుల్ లెటర్‌ను చారిత్రక నగరం హిరోషిమాలో ఉన్న మహాత్మా గాంధీ విగ్రహం ముందు చదివినట్లు వెల్లడించారు. రాహుల్ ప్రేరణ కలిగించే ఆలోచనలకు అనుగుణంగా, గర్వించదగ్గ భవిష్యత్‌ను నెలకొల్పడం కోసం ముందుకు వెళ్తామని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. నిన్న(సోమవారం) సీఎం రేవంత్ రెడ్డికి ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ లేఖ రాశారు. తెలంగాణలో వేముల రోహిత్ చట్టాన్ని (%ఎవఎబశ్రీఖ =శీష్ట్రఉష్ట్రూాఙ్%) అమలు చేయాలని రాహుల్ లేఖలో కోరారు. రోహిత్ వేముల, పాయల్ తార్వీ, దర్శన్ సోలంకి వంటి మంచి భవిష్యత్ ఉన్న యువకులు అర్థాంతరంగా జీవితాలు ముగించారని లేఖలో పేర్కొన్నారు. ఇలాంటి ఆత్మహత్యలను నివారించాల్సిన అవసరం ఉందన్నారు. తెలంగాణలో యువత ఆత్మహత్యలను ఆపేందుకు కొత్త చట్టం తీసుకురావాల్సిన అవసరం ఉందని రేవంత్ రెడ్డికి సూచించారు.

కాగా.. దేశ వ్యాప్తంగా సంచలనం సృష్టించిన రోహిత్ వేముల మరణం తర్వాత రోహిత వేముల చట్టం తీసుకురావాలని అప్పుడు ప్రతిపక్ష నేతగా ఉన్న రాహుల్ గాంధీ పట్టుబట్టారు. ఈ అంశంపై దేశం వ్యాప్తంగా చర్చ జరిగింది. తాము అధికారంలోకి వస్తే రోహిత్ వేముల



చట్టాన్ని తీసుకువస్తామని, ఈ చట్టం ద్వారా యూనివర్సిటీల్లో, విద్యాసంస్థల్లో జరుగుతున్న కుల వివక్షతను ఆపవచ్చని, అరికట్టవచ్చని రాహుల్ గాంధీ పదే పదే చెప్పారు. తాజాగా రెండు రోజు క్రితం కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్యకు రాహుల్ గాంధీ ఓ లేఖ రాశారు. ఆ లేఖలో రోహిత్ వేముల చట్టమే రాష్ట్రంలో ఇంప్లిమెంట్ చేయాల్సిందిగా

2లో




## జమ్మూ కాశ్మీర్ టెర్రరిస్ట్ దాడి.

జమ్మూ కాశ్మీర్‌లోని పహల్‌గామ్‌లో టెర్రరిస్టులు దాడికి పాల్పడ్డారు. పర్యాటకుల్ని లక్ష్యంగా చేసుకుని కాల్పులు జరిపారు. అతి సమీపం నుంచి పర్యాటకుల్ని కాల్చి చంపారు. టెర్రరిస్టుల దాడిలో ముగ్గురు చనిపోగా.. 9 మంది తీవ్రంగా గాయపడినట్లు తెలుస్తోంది. మిలటరీ డ్రెస్సు ధరించిన ఆ టెర్రరిస్టులు బైస్‌రన్‌లోని పర్యాటకులపై కాల్పులు జరిపారు. పర్యాటకులు ముస్లింలా కాదా అని తెలుసుకుని మరీ కాల్చి చంపారు. ప్రస్తుతం టెర్రరిస్టుల కాల్పుల్లో గాయపడ్డ, చనిపోయిన, క్షేమంగా బయటపడ్డ వారికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఆ వీడియో మనసును కలిచి వేసే విధంగా ఉంది.టెర్రరిస్టుల దాడికి గురైన వారంతా హనీమూన్ కోసం అక్కడికి వచ్చిన వారు

2లో

NH paper 23-04-25 (4).pmd 1 4/23/2025, 12:12 AM

## కర్ణాటక కుల గణనపై గందరగోళం..

సాధనంగా మారినట్లు కనిపిస్తోంది. ఈ నివేదికను అమలు చేయాలనే నిర్ణయంపై ఏప్రిల్ 17న కేబినెట్ చర్చించాల్సి ఉండగా, రాజకీయ ఒత్తిళ్ల కారణంగా దానిని మే 2కి వాయిదా వేశారు. ఈ వాయిదా కాంగ్రెస్ పార్టీలోని అంతర్గత అసంతృప్తిని, రాష్ట్రంలోని రాజకీయ సంక్లిష్టతలను సూచిస్తుంది.

## జమ్మూ కాశ్మీర్ టెర్రరిస్ట్ దాడి.

కావటం గమనార్హం. ఇక, ఆ వీడియోలో ఓ మహిళ తాను టెర్రరిస్టుల నుంచి ఎలా తప్పించుకుందో చెప్పుకొచ్చింది. ' నేను సైడుకు కూర్చుని భేల్ పూరి తింటూ ఉన్నాను. నా భర్త పక్కనే ఉన్నాడు. ఓ వ్యక్తి నా భర్త దగ్గరకు వచ్చాడు. 'నువ్వు ముస్లింవా' అని అడిగాడు. నా భర్త కాదని చెప్పాడు. అంతే కాల్చి చంపాడు' అంటూ కన్నీరు మున్నీరు అయింది. మరో మహిళ తన భర్తను కాపాడండి అంటూ ప్రాథేయపడుతూ ఉంది. అయితే, వీడియో విడుదలైన కొన్ని గంటల్లోనే ట్విటర్‌లో డిలీట్ చేసేశారు. వీడియోతో పాటు ఓ ఫొటో కూడా వైరల్‌గా మారింది. ఆ ఫొటోలో మహిళ తన భర్త శవం దగ్గర కూర్చుని ఉంది.ప్రధాని నరేంద్ర మోదీ హహల్‌గామ్ ఉగ్రదాడిపై ఆరా తీశారు. ఆయన ప్రస్తుతం అరేబియా పర్యటనలో ఉన్నారు. సంఘటన గురించి తెలియగానే హెూం మంత్రి అమిత్ షాకు ఫోన్ చేశారు. దాడి గురించి అడిగి తెలుసుకున్నారు. అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని, సంఘటనా స్థలానికి కూడా వెళ్లాలని ఆదేశించారు. ఈ నేపథ్యంలోనే అమిత్ షా ఉన్నతాధికారులతో సమావేశం నిర్వహించారు. ఇక, పర్యాటకులపై జరిగిన ఉగ్రదాడిని జమ్మూకాశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా ఖండించారు. సంఘటనా స్థలానికి వెళుతున్నట్లు ప్రకటించారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి అందజేసిన ఎమ్మెల్యే గాంధీ



నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి : పేద ప్రజలకు రాష్ట్ర హౌప్రభుత్వం అండగా నిలుస్తుందని పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే అరికపూడి గాంధీ అన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని కొండాపూర్ డివిజన్ హౌప్రేమ్ నగర్ కాలనీ కి చెందిన తెలుగుపాటి లక్ష్మీ హౌగత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఈ మేరకు హౌముఖ్యమంత్రి సహనిధికి దరఖాస్తు చేరుకున్నారు. మంజూరైన నగదు హౌరూ. 1,75,000/- హౌ లక్ష డెబ్బై ఐదు వేల హౌచెక్కును హౌబాధిత కుటుంబ సభ్యునికి పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే గాంధీ ఆయన చేతుల మీదుగా హౌసిఎంఆర్ఎఫ్ చెక్కు, ఎల్ఓసి పత్రాలను అందజేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజల అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు హౌబలరాం యాదవ్, కావూరి అనిల్, అష్రాఫ్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 27 వ తేదీన వరంగల్ లో జరిగే బీ ఆర్ ఎస్ పార్టీ రజతోత్సవ సభ సమీక్ష సమావేశం

### హాజరైన స్టేషన్ ఘనపూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య

ధర్మసాగర్ ఏప్రిల్ 22 (నమస్తే హైదరాబాద్ ):
ఈనెల 27వ తేదీన వరంగల్లో జరిగే టిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభ సమీక్ష సమావేశానికి హాజరైన స్టేషన్ ఘనపూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ రాజయ్య
ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆదివారం హన్మకొండ ఎల్కతుర్తి లో జరిగే బీ ఆర్ ఎస్ పార్టీ రజతోత్సవ సభ విజయవంతం చేయడానికి ప్రతి ఒక్కరూ సంసిద్ధం కావాలనీ పిలుపునిచ్చారు తెలంగాణ రాష్ట్ర సాధనే లక్ష్యంగా ఏర్పడిన టీ ఆర్ ఎస్ పార్టీ అటు ఉద్యమంలో, రాష్ట్ర సాధన తరువాత ప్రభుత్వం ఏర్పడిన తరువాత అభివృద్ధి లో కాని ఎంతో గొప్పగా ప్రజా శ్రేయస్సు కోసమే పని చేసిన మన ఇంటి పార్టీ 25 వసంతంలో అడుగు పెట్టడం, అందులోనూ మన వరంగల్ లో ఈ సభ జరగడం మనందరికీ ఎంతో సంతోషం. కావున ప్రతి ఒక్కరూ ఒక దండు వలె కదలి ఈ సభను విజయవంతం చేయాలి అని అన్నారు ఈ కార్యక్రమంలో ధర్మసాగర్ మండల ముఖ్య నాయకులు, క్లస్టర్ నాయకులు, పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.



# రాహుల్ లేఖ.. రేవంత్ స్పందన ఇదీ

ఆయన అభ్యర్థించారు. అలాగే నిన్న తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కూడా రాహుల్ లేఖ రాశారు. ఆ లేఖలో రోహిత్ వేముల చట్టం అవసరం ఏంటి, దాని ప్రాముఖ్యత ఏంటి, అది రావాల్సిన ఆవశ్యకత ఏంటి అనే అంశాలను సీఎం రేవంత్‌కు స్పష్టం చేస్తూ లేఖ రాశారు. ఆ లేఖపై ఇప్పుడు తాజాగా సీఎం రేవంత్ స్పందించారు. ఆ లేఖను ట్విట్టర్ అకౌంట్‌లో పెడుతూ.. దానికి సమాధానంగా కొన్ని అంశాలను, కొన్ని వ్యాఖ్యలను రాసుకొచ్చారు. రేవంత్ ప్రస్తుతం జపాన్ పర్యటనలో ఉన్నారు. జపాన్‌లోని హిరోషిమాలో పర్యటిస్తున్నారు. ఒక చారిత్రాత్మక నగరంలో ఉన్న రేవంత్.. అక్కడ ఉన్న గాంధీజీ విగ్రహాన్ని సందర్శించి.. అక్కడ ఈ లేఖను చదివినట్లు ఆయన పేర్కొన్నారు. రాహుల్ ఏం ఆలోచించినా.. దేశం కోసం, దేశ ప్రజల కోసమే అని సోషల్ జస్టిస్ కోణంలోనే ఆలోచిస్తారని తెలిపారు. ఈ ఆలోచన, లేఖలో పేర్కొన్న అంశాలను తనను ఎంతగానే ప్రేరణ కలిగించాయని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. త్వరలోనే తెలంగాణలో రోహిత్ చట్టంపై చర్చ జరిగి దాన్ని అమలు చేసే అవకాశం ఉంది. రోహిత్ వేముల చట్టం తీసుకురావడం వల్ల యూనివర్సిటీల్లో జరుగుతున్న కులవివక్షతను ఆపే అవకాశం ఉన్నట్లు కాంగ్రెస్ నేతలు చెబుతున్న మాట. ముందుగా కాంగ్రెస్ అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో దీన్ని అమలు చేస్తే భవిష్యత్‌లో మిగితా రాష్ట్రాల్లో కూడా తీసుకురావచ్చు అని రాహుల్ గాంధీ భావిస్తున్నారు.

# గద్దర్ తెలంగాణ చలనచిత్ర అవార్డులు..

ఏర్లాటు.. కార్మికులకు హౌసింగ్‌కు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేసిందని అన్నారు. విలువలతో కూడిన సమాజ నిర్మాణం కోసం తనవంతు కృషి చెస్తున్నానని, సినిమా పరిశ్రమను ఎంకరేజ్ చేయాల్సిన అవసరం ఉందని సిఎం రేవంత్ రెడ్డి గద్దర్ చలనచిత్ర అవార్డులను ఇవ్వాలని నిర్ణయించారని భట్టి విక్రమార్క అన్నారు.గద్దర్ తెలంగాణా సంస్కృతి భావాజాలాన్ని ప్రపంచవ్యాప్తంగా చాటి చెప్పారని, ఒక శతాబ్దానికి ఓ మనిషి అలాంటివారు పుడతారని భట్టి విక్రమార్క అన్నారు. తెలంగాణా రాష్ట్ర ఆవిర్బావానికి గద్దర్ తన పాటలతో కృషి చేశారని కొనియాడారు. అలాంటి వ్యక్తి పేరు మీద అవార్డులు ఇస్తున్నామన్నారు. గద్దర్ అవార్డుల ప్రధానోత్సవం గురించి అందరూ గొప్పగా మాట్లాడుకోవాలని.. అందుకు రాష్ట్ర ప్రభుత్వ సహకారం ఉంటుందని చెప్పామన్నారు. రాగద్వేషాలకు అతీతంగా ట్రాన్స్ పరెంట్‌గా ఉత్తమ సినిమాలను ఎంపిక చేయాలని జ్యూరీ సభ్యులను కోరుతున్నామన్నారు. గద్దర్ పేరుతో ఇచ్చే అవార్డులపై ఎన్ని విమర్శలు వచ్చినా.. ఆయన పేరుపైనే అవార్డులు ఇస్తామని భట్టి విక్రమార్క స్పష్టం చేశారుగద్దర్ తెలంగాణా ఫిలిం అవార్డ్స్ జ్యూరీకు చైర్ పర్సన్‌గా తనను ఎంపిక చేసినందుకు జయసుధ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి కోమటిరెడ్డి, సినీ నిర్మాత దిల్ రాజు ధన్యవాదాలు తెలిపారు. మా జ్యూరీ మెంబర్స్ అందరూ కలిసి ఉత్తమ సినిమాలను ఎంపిక చేస్తామని జయసుధ అన్నారు. కాగా పోప్ ఫ్రాన్సిస్ మృతి పట్ల డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి కోమటిరెడ్డి, దిల్ రాజు, జయసుధ, జ్యూరీ మెంబర్స్.. శ్రద్ధాంజలి ఘటించారు. పోప్ ఫ్రాన్సిస్ మరణం వల్ల మంగళారం విడుదల చేయాల్సిన గద్దర్ అవార్డుల లోగో ఆవిష్కరణ వాయిదా పడింది. త్వరలోనే సీఎం చేతుల మీదుగా గద్దర్ తెలంగాణ ఫిల్మ్ అవార్డులు లోగో ఆవిష్కరణ జరుగుతుందని వారు తెలిపారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్నిప్రారంభించిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి.

ధర్మసాగర్ ఏప్రిల్ నమస్తే హైదరాబాద్ రైతు సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండల కేంద్రంలో ఐ.కే.పీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం ఎమ్మెల్యే కడియం శ్రీహరి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో రెండు అతి ముఖ్యమైన పథకాల ద్వారా రైతులకు, పేద ప్రజలకు ప్రయోజనం కలుగుతుందని వివరించారు. అవి సన్నాలు పండిస్తున్న రైతులను ప్రోత్సహించడానికి మద్దతు ధరతో పాటు క్వింటాకు 500బోనస్, రేషన్ కార్డు లబ్ధిదారులకు ఉచిత సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాలు అని అన్నారు. 25లక్షల మంది రైతులకు ఒక ఏడాదిలోనే 21వేల కోట్ల రుణ మాఫీ చేయడంతో పాటు ఉచిత కరెంట్, రైతు భరోసా, 500బోనస్ అందిస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం అని అన్నారు. దేశంలో ఏ రాష్ట్రం చేయని విధంగా తెల్ల రేషన్ కార్డు లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ చేస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వమని తెలిపారు. అందుకోసమే రాష్ట్రంలో సన్నాలు పండించే రైతులను ప్రోత్సహస్తుందని అన్నారు. దీనివల్ల మన రైతుల వద్దనే సన్నాలు కోని మళ్ళీ మనకే సన్న బియ్యం పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. అందువలన రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలోనే పంటను అమ్మాలని సూచించారు. వాతావరణ పరిస్థితులు ఎప్పుడు ఎలా ఉంటుందో



తెలియడం లేదని కావున కొనుగోలు కేంద్రాల వద్ద టార్పాలిన్లను అందుబాటులో ఉంచుకోవాలని కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు సూచించారు. తేమ 17శాతం ఉండాలని, బస్తా 41కేజీలు మాత్రమే తూకం వేయాలని ఈ విషయంలో రైతులను ఇబ్బంది పెట్టవద్దని స్పష్టం చేశారు. రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలోనే ధాన్యం విక్రయించాలని, దళారుల వద్దకు వెళ్లి నష్టపోవద్దని సూచించారు. ఇంత గొప్ప ప్రజా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం పై మీ అందరి ఆశీస్సులు, దీవెనలు ఉండాలని కోరారు.
ఈ కార్యక్రమంలో తహసీల్దార్, సదానందం ఎంపిడివో, అనిల్ కుమార్ వ్యవసాయ శాఖ అధికారులు, మహిళా సంఘాలు, స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ శ్రీ కోమటికుంట కట్ట మైసమ్మ తల్లి ఆలయం ప్రథమ వార్షికోత్సవం..

## ప్రత్యేక పూజలు నిర్వహించిన కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి



నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి : హౌఎన్టీఆర్ నగర్ హౌలో శ్రీ శ్రీ కోమటికుంట కట్ట మైసమ్మ తల్లి ఆలయం ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా అమ్మవారికి గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. హౌకట్ట మైసమ్మ హౌతల్లి ఆలయం ప్రథమ వార్షికోత్సవం హౌసందర్భంగా మంగళవారం కార్పొరేటర్ హౌముఖ్య అతిథిగా పాల్గొని అమ్మ వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా హౌ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి హౌమాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలపై అమ్మవారి చల్లని చూపు ఉండాలని ప్రజలు హౌసుఖ సంతోషాలతో ఆరోగ్యాలతో ఉండేలా చూడాలని వేడుకున్నానని తెలిపారు. గ్రామ దేవతలను పూజించడం తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలలో భాగమని అన్ని అన్నారు.అమ్మవారి ఆలయ హౌప్రథమ వార్షికోత్సవం హౌలో పాల్గొనడం అదృష్టకరం అన్నారు. గచ్చిబౌలి డివిజన్ లో ఆలయాల అభివృద్ధికి ఎల్లప్పుడూ ముందుంటానని అన్నారు.అనంతరం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు అన్నదానం చేశారు.ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ గర్,తాజ్ నగర్,సోఫా కాలనీ సొసైటీ అధ్యక్షులు విఠల్ ,సీనియర్ నాయకులు వేణు గోపాల్ రెడ్డి, కృష్ణ, మహేష్, సుమన్,శ్రీకాంత్, రామ్ రెడ్డి , నవీన్, ధనుజయ్ ,ఎన్టీఆర్ నగర్,తాజ్ నగర్,సోఫా కాలనీ హౌవాసులు,భక్తులు,పిల్లలు, సీనియర్ నాయకులు,డివిజన్ నాయకులు,స్థానిక నేతలు, కార్యకర్తలు,పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా వెంపటి ప్రాథమిక పాఠశాల వార్షికోత్సవ వేడుకలు

- విద్యా వెలుగులకు కొలువైన వెంపటి పాఠశాల
- విద్యార్థులకు విలువలతో కూడిన విద్య ముఖ్యం
- సాంస్కృతిక ప్రదర్శనలతో అలరించిన పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు
- విద్యార్థులకు ప్రాథమిక విద్యనే పునాది

నమస్తే హైదరాబాద్ తుంగతుర్తి ప్రతినిధి ఏప్రిల్ 22: విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు గట్టి పునాదియే ప్రాథమిక విద్య అని వెంపటి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు చిత్తలూరీ వెంకట్రామనర్సమ్మ అన్నారు. మండల పరిధిలోని వెంపటి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల లో వార్షికోత్సవ వేడుకలను ప్రధానోపాధ్యాయురాలు అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. వార్షికోత్సవ వేడుకలను ప్రధానోపాధ్యాయురాలు చిత్తలూరి వెంకట్రామనర్సమ్మ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ వేడుకల్లో విద్యార్థినీ, విద్యార్థులు దేశభక్తి ,జానపద పాటలకు, నృత్య ప్రదర్శన చేసి అలవరించారు. నాటి మహనీయుల చారిత్రక పాత్రలను ఏకపాత్రాభినయం ద్వారా పోషించి ఆలోచింపజేశారు. అలాగే సోది చెబుతాం,మాయల మాంత్రికుడు, ప్లాస్టిక్ భూతం, చాకలి ఐలమ్మ వంటి.. నాటికలను అద్భుతంగా ప్రదర్శించి ఆశ్చర్యపరిచారు,అలరించారు.

అనంతరం ప్రధానోపాధ్యాయురాలు మాట్లాడుతూ... ప్రభుత్వ పాఠశాలలో, ఉచిత దుస్తులు ఉచిత పాఠ్యపుస్తకాలు అందిస్తున్నామని, నాణ్యమైన విద్య అందుతుందని, దానికోసం ప్రత్యేక కృషి చేస్తున్నామని అన్నారు. ఉన్నత అర్హతలు గల ఉపాధ్యాయులు పాఠశాలలో బోధిస్తున్నారని, వివిధ రకాల ప్రవేశ పరీక్షలకు తరగతుల వారిగా తర్ఫీదునిస్తున్నామని తెలిపారు. ప్రతి సంవత్సరం పదుల సంఖ్యలో విద్యార్థిని విద్యార్థు క్రీడా పాఠశాల,గురుకుల,సైనిక పాఠశాల, ఆదర్శ పాఠశాలలో సీట్లు సాధిస్తున్నారని అన్నారు. విద్యార్థులు లక్ష్యాలను నిర్దేశించుకుని అత్యున్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. క్రమశిక్షణతో రాణించి పాఠశాల పేరు ప్రఖ్యాతలను రాష్ట్రస్థాయిలో ఇనుమడింప చేయాలని,విద్య, క్రీడలు,ఇతర రంగాలలో రాణిస్తేనే గుర్తింపు లభిస్తుందని పాఠశాలలో విద్యనభ్యసించి ఉన్నత శిఖరాలకు చేరుకున్న పూర్వ విద్యార్థులను ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. సాంస్కృతిక కార్యక్రమాలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మెమొంటో లను, షీల్డ్ లను బహూకరించి ఆశీర్వదించారు. పాఠశాలలో ఉపాధ్యాయుడు మల్లెపాక రవీందర్ వార్షికోత్సవ వేడుకలకు సంబంధించిన నాటికలకు,పాటలకు కొరియోగ్రఫీ చేసినందుకు గాను ప్రధానోపాధ్యాయురాలు మరియు పాఠశాల ఉపాధ్యాయ బృందం ఘనంగా సన్మానించి ఆయన కృషిని కొనియాడారు. ఈ సాంస్కృతిక కార్యక్రమాలలో ఉపాధ్యాయుడు మల్లెపాక రవీందర్ వేసిన తూర్పు కొండల సూర్యుడు అనే జానపద నృత్యం ఎంతగానో ఆకర్షించింది. ఈ వార్షికోత్సవ వేడుకలకు ఆర్థికంగా సహకరించిన దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం పాలకుర్తి ఎల్లయ్య,మల్లెపాక రవీందర్, గట్టు మాధవి, బండారు భవాని, నిమ్మనబోయిన నవీన, జీడి అనిల్ కుమార్, మిట్టగడుపుల విక్రం, మాలోతు కృష్ణ, గుండ్ల ఆంజనేయులు, వాలంటీర్లు శీలోజు రమాదేవి అబ్బగాని మంజుల పాల్గొన్నారు.











# ఇందిరమ్మ ఇండ్ల పంపిణీలో జర్నలిస్టులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలి





నమస్తే హైదరాబాద్ తుంగతుర్తి ప్రతినిధి ఏప్రిల్ 22: తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలో ఇందిరమ్మ ఇండ్లు పంపిణీ చేస్తున్న సందర్భంలో తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అహర్నిశలు కృషి చేసిన జర్నలిస్టులకు ఇండ్ల పంపిణీలో మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని డెమోక్రటిక్ జర్నలిస్టు ఫెడరేషన్ (డీజేఆఫ్) రాష్ట్ర కార్యదర్శి ఓరిగంటి శ్రీనివాస్ ,జిల్లా అధ్యక్షులు కొండగడుపుల ఎల్లయ్య డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలో మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ ఎటువంటి జీతభత్యాలు లేకుండా ప్రజా సమస్యలను వెలికితీస్తూ ప్రభుత్వ అధికారుల చేత పనులు చేయిస్తూ, చాలీచాలని జీవన భృతితో జీవనాలు సాగిస్తున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్లలో జిల్లా మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు ఇందిరమ్మ ఇండ్ల పంపిణీలో జర్నలిస్టు కుటుంబాలకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. ఈ సమావేశంలో డీజేఎఫ్ మండల అధ్యక్షులు గుండగాని రాము జర్నలిస్టులు పోలేపాక రామచంద్రు, ఇరుగు సైదులు, కొండగడుపుల క్రాంతి కుమార్,రామకృష్ణ, షేక్ దస్తగిరి, ఉమేష్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాల వార్షికోత్సవం






తిరుమలగిరి (నమస్తే హైదరాబాద్ ప్రతినిధి) : తిరుమలగిరి మున్సిపాలిటీ పరిధిలో బలోపేతానికి ప్రభుత్వం కృషి చేస్తుందని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ తెలిపినారు. ప్రాథమిక పాఠశాల తిరుమల నందు మంగళవారం నాడు జరిగిన పాఠశాల వార్షికోత్సవానికి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగిస్తూ విద్య తోనే ప్రగతి సాధ్యమని తెలిపినారు. తిరుమలగిరి మండలంలో విద్యాభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని తెలిపినారు. ప్రాథమిక పాఠశాల తిరుమల నందు అన్ని రకాల మౌలిక సౌకర్యాలు కల్పించడం కోసం కలెక్టర్ మరియు జిల్లా విద్యాధికారితో మాట్లాడి పరిష్కరిస్తానని తెలిపినారు. ఇట్టి కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీమతి ఎల్సోజు చామంతి నరేష్ , పిఎసిఎస్ చైర్మన్ శ్రీ పాలెపు చంద్రశేఖర్, మండల విద్యాధికారి ఐ శాంతయ్య , పాఠశాల కమిటీ చైర్మన్ శ్రీమతి కొంపల్లి ఉమా రాణి పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ కసిరెడ్డి అశోక్ రెడ్డి , ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు సి హెచ్ కవిత , కె సత్తిరెడ్డి , ఎన్ వెంకట్రామనర్సయ్య , బి. సౌమ్యబాయి , టి గిరి , టి రవీందర్ విద్యార్థిని విద్యార్థులు మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభను విజయవంతం చేయాలి

## పిలుపునిచ్చిన పల్ల సుందర్ రాం రెడ్డి



దేవరుప్పుల (నమస్తే హైదరాబాద్) వరంగల్ లోని ఎలక్కతుర్తిలో ఈనెల 27న జరిగే బిఆర్ఎస్ పార్టీ రజత్సవ సభను విజయవంతం చేయాలని బి ఆర్ఎస్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చిన జిల్లా బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పల్ల సుందర్ రాంరెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ, తొలి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజా సంక్షేమమే ద్వేయంగా అనేక పథకాలు ప్రవేశపెట్టారని గుర్తు చేశారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన 420 హామీలను అమలు చేయడంలో విఫలమైందని. దాంతో రాష్ట్ర ప్రజలంతా మళ్ళీ కేసీఆర్ వైపు చూస్తున్నారని తెలిపారు. నేటి బి ఆర్ ఎస్ పార్టీ ఆనాటి టిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావించి 25వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా. ఈ సభను దేవరుప్పుల మండల వ్యాప్తంగా విచ్చేసి రజత్సవ సభను పండగలాగ చేసుకోవడానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. బి ఆర్ఎస్ పార్టీ అంటేనే తెలంగాణ బిడ్డల పార్టీ అని. తెలంగాణ ఆత్మగౌరానికి పత్రిక అని ఈ సభ ద్వారా మరొకసారి తెలంగాణ ప్రజలందరూ తిరిగి తెలంగాణ ఉద్యమంలో ఏ విధంగా పనిచేశామో అదేవిధంగా పనిచేస్తే. తెలంగాణలో బిఆర్ఎస్ ప్రభుత్వం తెచ్చుకోవడానికి సిద్ధంగా ఉండాలని అన్నారు. గత 15 నెలలుగా కాంగ్రెస్ పార్టీ పాలన గాడి తప్పిందన్నారు. సభ ద్వారా పార్టీ శ్రేణులకు కేసీఆర్ దిశా దశ నిర్దేశం చేసి. శ్రేణుల్లో నూతన ఉత్సాహాన్ని నింపినట్లు తెలిపారు.

# హైడ్రా కమిషనర్ కు వినతి పత్రాన్ని అందజేసిన కూకట్పల్లి ఎమ్మెల్యే-ఎమ్మెల్సీ నవీన్ కుమార్



కూకట్పల్లి (నమస్తే హైదరాబాద్) :బిఆర్ఎస్ ప్రభుత్వంలో చెరువుల అభివృద్ధి ధ్యేయంగా పనిచేసే కొన్ని చెరువులను అభివృద్ధి చేశమని కూకట్ పల్లి నియోజకవర్గంలో మిగిలిన చెరువులను అభివృద్ధి చేయాలని హైడ్రా కమిషనర్ రంగనాథ్ కు ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఎమ్మెల్సీ నవీన్ కుమార్ లు వినతి పత్రాన్ని అందజేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో నియోజకవర్గంలో ఉన్నటువంటి 9 చెరువులు రెండు కుంటలు కాజ కుంట, హౌసింగ్ బోర్డు సంబంధించినటువంటి కుంటలను అభివృద్ధి చేయాలని అందులో ఐడీఎల్ చెరువు, బోయిన చెరువును, ములకత్వ చెరువు నల్ల చెరువులో కొంత భాగం సుందరీకరణం చేశామని వాటిపై కోర్టులో కేసులు ఉండటం వలన పూర్తిగా అభివృద్ధి జరగలేదని దానిపై కమిషనర్ న్యాయస్థానం ద్వారా వివరాలను సేకరించి నియోజకవర్గంలో మిగిలిన చెరువులను సుందరీకరణం చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే అన్నారు. చెరువు పరిసర ప్రాంతాల్లో ఉన్నటువంటి భూయజమానులు కావచ్చు మరియు కొనుగోలు చేసిన వారు కావచ్చు ఎవరైనా వారికి టీడీపీ నుంచి అభివృద్ధి పనులు చేపట్టాలన్నారు. భూ యజమానులకు టిడిఆర్ ఇచ్చే సమయంలో వారి దగ్గర కొనుగోలుదారులు ఎవరో అమ్మిన వారెవరో నిజ నిజాలు తెలుసుకొని వారికి టిడిఆర్ ఇచ్చే విధంగా ప్రయత్నం చేయాలని చెరువులను అభివృద్ధి చేసే సమయంలో నల్లచెరువు ఐడియల్ చెరువు లాంటి వాటికి నాల డైవర్షన్ ఏర్పాటు చేసి అభివృద్ధి పనులు ఆలస్యం జరుగకుండా పనులు చేపట్టాలని ఎమ్మెల్యే హైడ్రా కమిషనర్ రంగనాథుని కోరారు. అదేవిధంగా నియోజకవర్గంలో చెరువుల అభివృద్ధి చేసే సమయంలో పార్టీలకు అతీతంగా ఎవరైనా కబ్జాలకు పాల్పడినా వారిపైన చర్యలు తీసుకోవాలి తప్ప అభివృద్ధిలో మాత్రం ఎక్కడ జాప్యం జరగకుండా పనులు చేయాలన్నారు. వినతి పత్రాన్ని స్వీకరించిన అనంతరం హైడ్రా కమిషనర్ సానుకూలంగా స్పందించి అతి త్వరలోనే అధికారులతో సమావేశాన్ని ఏర్పాటు చేసి భూ యజమానులకు కొనుగోలుదారుల వివరాలను సేకరించి టిడిఆర్ ఇప్పించి అభివృద్ధి పనులు చేపడతామని తెలిపారు.

అదేవిధంగా అమృత నగర్ తాండవాసులు వర్షాలు వస్తే మునిగిపోయి డ్రైనేజ్ నీరు ఇండ్లలోకి వచ్చే ప్రాంతంలో ఉన్నటువంటి తాండావాసులకు ఇప్పటికే 70 మంది కుటుంబాలకు గత ప్రభుత్వంలో డబల్ బెడ్ రూమ్ ఇండ్లను ఇప్పించమని పెండింగ్ లో ఉన్నటువంటి 60 మంది నిరుపేదలకు కైతలాపూర్ లోని డబల్ బెడ్ రూములు ఇప్పించి నిరుపేదల కుటుంబాల ఆరోగ్యలను కాపాడే విధంగా కృషి చేయాలని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఎమ్మెల్సీ నవీన్ కుమార్ లు హైడ్రా కమిషనర్ రంగనాథ్ ను కోరారు.

# బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభ పోస్టర్ ఆవిష్కరణ



నమస్తే హైదరాబాద్ (శేర్లింగంపల్లి): చందానగర్ డివిజన్ సీనియర్ నాయకుడు పార్ నంది శ్రీకాంత్ ఆధ్వర్యంలో ఈనెల 27న వరంగల్లో జరిగే భారీ బహిరంగ సభకు చందానగర్ డివిజన్ నుండి వందల సంఖ్యలో బయలుదేర పోతున్నామని వాల్ పోస్టర్ను రిలీజ్ చేయడం జరిగినది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వాలా హరీష్ రావు గారు హాజరయ్యారు బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఎండి సలీం దొంతి చిన్న, ఎండి అప్సర్, మల్లేష్ యాదవ్, గిరి, ఉపేందర్, ముజాహిద్ ఖాన్ మరియు కార్యకర్తలు పాల్గొనడం జరిగినది

# దోపిడీ లేని సమాజంకై మాస్ లైన్ పోరాటం

## పేర్ల నాగయ్య సీపీఐ(ఎం.ఎల్)మాస్ లైన్ తుంగతుర్తి డివిజన్ కార్యదర్శి

నమస్తే హైదరాబాద్ తుంగతుర్తి ప్రతినిధి ఏప్రిల్ 22: కామ్రేడ్ లెనిన్ 155వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఆయన ఆశయాల సాధనకై పోరాడుతామని పలు ప్రాంతాల్లో సీపీఐ(ఎం.ఎల్) 56వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ తుంగతుర్తి డివిజన్ కార్యదర్శి పేర్ల నాగయ్య మాట్లాడుతూ కామ్రేడ్ లెనిన్ స్ఫూర్తితో రివిజనిస్టు నయా రివిజనిస్టు విధానాలను వ్యతిరేకిస్తూ 1969లో పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలోని నక్సల్ బరిలో చారు మజుందార్ , కాను సైన్యాల్ ఇతర విప్లవ మేధావులు కలిసి సీపీఐ(ఎం.ఎల్) పార్టీని స్థాపించారు అన్నారు. కాలక్రమంలో ఆ పార్టీలో ఎన్నో చీలికలు వచ్చి అంతిమంగా అతివాద మితవాద పోకడలను ఎండగడుతూ ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతూ దోపిడి లేని సమాజమే లక్ష్యంగా ముందుకు పోతూ సమ సమాజ నిర్మాణం కోసం ఏర్పడిన పార్టీ సిపిఐ(ఎం.ఎల్) మాస్ లైన్ పార్టీ అని అన్నారు.సీపీఐ(ఎం.ఎల్) 56వ ఆవిర్భావం సందర్భంగా తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలోని కామ్రేడ్ దుబ్బాక సంజీవరెడ్డి విజ్ఞాన కేంద్రం ముందు, తుంగతుర్తి



మండలంలోని సంగెం గ్రామంలో, మద్దిరాల మండలం రెడ్డిగూడెం గ్రామంలో, నాగారం మండలం నాగారం, పసునూర్ గ్రామాలలో సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ పార్టీ జెండాలను ఆవిష్కరించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమాలలో పార్టీ జిల్లా నాయకులు వేర్పుల లక్ష్మయ్య, పరశురాం, రాజ్ కుమార్,భాస్కర్, ఎలక శ్రీధర్, గౌతం,మహేష్, జాన్ బి, పేర్ల మల్లమ్మ,ఎషమల్ల భాగ్యమ్మ తదితరులు పాల్గొన్నారు.

# అమరవీరుల స్ఫూర్తితో ప్రజా సమస్యలపై పోరాడుతాం

## కొత్తపల్లి శివకుమార్ సీపీఐ(ఎం.ఎల్)మాస్ లైన్ జిల్లా కార్యదర్శి



నమస్తే హైదరాబాద్ తుంగతుర్తి ప్రతినిధి ఏప్రిల్ 22: మార్క్సిస్టు మహోపాధ్యాయుడు కామ్రేడ్ లెనిన్ 155వ జయంతి మరియు సీపీఐ(ఎం.ఎల్) 56వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మంగళవారం కామ్రేడ్ విక్రమ్ భవన్ ముందు పార్టీ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శివ కుమార్ సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ పార్టీ జెండా ఆవిష్కరించి, లెనిన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ పార్టీ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శివ కుమార్ మాట్లాడుతూ అమరుల స్ఫూర్తితో ప్రజా సమస్యలపై అలుపెరుగని పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. మార్క్సిస్ట్ మహానేత కామ్రేడ్ లెనిన్ 155 వ జయంతి సందర్భంగా ఆయన ఆశయాలను ఆలోచనలను ముందుకు తీసుకొని పోవడానికి 1969 లో అమాయక గిరిజనుల చావుకు కారణమైన నయా రివిజనిస్ట్ పార్టీని వ్యతిరేకిస్తూ నక్సల్ బరి ప్రాంతంలో కామ్రేడ్ చారుమజుందార్, కానుసైన్యాల్ తదితర వామపక్ష మేధావులు1969 ఏప్రిల్ 22న సిపిఐ (ఎం.ఎల్) పార్టీ ఏర్పాటు ప్రకటన చేశారు అన్నారు. ఈ స్థాపన రివిజనిస్టు , నయా రివిజనిస్టు పార్టీలను వ్యతిరేకిస్తూ, ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతూ లక్షల ఎకరాలను పేదలకు పంచి అనేకమంది పేదలకు అండగా నిలబడిందన్నారు. అటవీ సంపదను కాపాడి గిరిజనులకు పోడు భూములపై హక్కులు కల్పించిన ఏకైక పార్టీ సిపిఐ(ఎం.ఎల్) అని అన్నారు. మారిన కాలంలో సిపిఐ (ఎం.ఎల్) అనేక పార్టీలుగా విడిపోయింది అన్నారు. అందులో భాగంగానే మితవాద,అతివాద పోకడలను ఎండగడుతూ అణగారిన జనాల హక్కుల కోసం, కుల మతాలు లేని అంతరాలు లేని సమసమాజా నిర్మాణం కోసం పురుడు పోసుకున్న విప్లవ పార్టీ సిపిఐ (ఎం.ఎల్) మాస్ లైన్ అని అన్నారు. ప్రజా సమస్యలు నెరవేరేవరకు వారి హక్కులకై పోరాడుతామని,ఎర్రజెండాను అన్ని వర్గాల ప్రజలకు అండగా ఉండేలా చేస్తామని అన్నారు. దేశంలో బిజెపి, ఆర్ఎస్ఎస్ మతోన్మాద ఫాసిస్టు విధానాలకు వ్యతిరేకంగా పోరాడుతూ దోపిడికి గురయ్యే అన్ని వర్గాల ప్రజలకు అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ పార్టీ జిల్లా నాయకులు కారింగుల వెంకన్న,పార్టీ డివిజన్ కార్యదర్శి కొత్తపల్లి రేణుక, పిడిఎస్యు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎర్ర అఖిల్ కుమార్, అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య జిల్లా కన్వీనర్ గొడ్డలి నర్సయ్య, పిఓడబ్ల్యు జిల్లా అధ్యక్షులు మారాసాని చంద్రకళ, పార్టీ పట్టణ కార్యదర్శి గులాం హుస్సేన్, టియుసీఐ జిల్లా నాయకులు ఎస్కే.సయ్యద్, చిత్తలూరి లింగయ్య,వీరబాబు, పిఓడబ్ల్యు జిల్లా ఉపాధ్యక్షులు సూరం రేణుక,కోశాధికారి జయమ్మ, జిల్లా నాయకులు ఐతరాజు పద్మ, కల్పన, శేషగిరి,పద్మ, ముత్తయ్య, రేహమతి,జిలానీ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# తొర్రూరు(జె) లో 19 లక్షల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

నమస్తే హైదరాబాద్ :

దుర్గమ్మ తల్లి దర్శించుకున్న ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, నియోజకవర్గ ఇంచార్జి ఝాన్సీ రెడ్డి

పాలకుర్తి నియోజకవర్గ పరిధిలో గల, పాలకుర్తి మండలం, తొర్రూరు(జె) గ్రామ పరిధిలో రూ.19 లక్షల నిధులతో చేయనున్న అభివృద్ధి పనులకు స్థానిక ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ పాలనలో ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులు జరుగుతున్నాయని తెలిపారు. ప్రతి మండలాన్ని సమగ్ర అభివృద్ధి దిశగా తీసుకెళ్లేందుకు కృషి చేస్తున్నామని, నిధుల కొరత లేకుండా గ్రామాల అభివృద్ధికి సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తున్నామని చెప్పారు. గ్రామ ప్రజల అభ్యర్థన మేరకు ఈ పనులకు నిధులు మంజూరు చేసి ఈ రోజు శంకుస్థాపన చేశామన్నారు. శంకుస్థాపన అనంతరం ఎమ్మెల్యే యశస్విని



రెడ్డి, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి తొర్రూరు(జె) గ్రామంలో ఉన్న దుర్గమ్మ తల్లి ఆలయానికి వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించిమొక్కులుచెల్లించుకున్నారు. ఆయా కార్యక్రమాల్లో స్థానిక నాయకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మృతి చెందిన కుటుంబాలను పరామర్శించి ఆర్థిక సాయం అందజేసిన ఝాన్సీ రెడ్డి



దేవరుప్పుల( నమస్తే హైదరాబాద్): దేవరుప్పుల మండలంలోని ధర్మపురం,మన్ పహాడ్ ,చిన్న మడూర్, దేవరుప్పుల గ్రామాలలో ఇటీవల మృతి చెందిన కుటుంబాలను పరామర్శించి ఆర్థిక సాయం అందజేసిన పాలకుర్తి ఇంచార్ ఝాన్సీ రెడ్డి. ఈ సందర్భంగా మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రతి కార్యకర్తకు నాయకులకు అండగా ఉంటుందని ఎవరికి ఏ కష్టం వచ్చినా అండగా ఉంటామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రజల పక్షాన కొట్లాడుతుందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీమండల అధ్యక్షుడు నల్ల శ్రీరాములు కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు,పాల్గొన్నారు,



# సిఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేసిన గౌరవ వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు.



నమస్తే హైదరాబాద్ : హనుమకొండ సుబేదారి లోని ఎమ్మెల్యే గారి నివాస క్యాంప్ కార్యాలయం నందు గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 01, 02, 03,14, 43 డివిజన్ల పరిధిలో అనారోగ్యానికి గురైన వారు సిఎంఆర్ఎఫ్ కు దరఖాస్తు చేసుకోగా మంజూరైన 52 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) సుమారు 13లక్షల 99 వేల రూపాయల విలువ గల చెక్కులను వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు పంపిణీ చేశారు...

అనంతరం ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ:-...



పేదలను అభివృద్ధి చేయడమే మన ప్రజా ప్రభుత్వం లక్ష్యం అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందే విధంగా కృషి చేస్తానన్నారు.

సిఎం రేవంత్ రెడ్డి ఎన్నికలో రైతులకు ఇచ్చిన మాట ప్రకారం 2 లక్షల వరకు ఉన్న రుణమాఫీ చేసిన మన ప్రజా ప్రభుత్వం అన్నారు.

అనారోగ్య కారణాలతో ప్రైవేటు, కార్పొరేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొందిన వారికి ప్రభుత్వం తరపున బాధ్యతగా నేరుగా ముఖ్యమంత్రి సహాయనిధి పథకం ద్వారా ఆర్థిక సాయం అందజేస్తున్నామని తెలిపారు.పార్టీలకతీతంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందే విధంగా కృషి చేస్తూ,అర్హులైన పేదలకు న్యాయం కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో జరుగుతుందని అన్నారు. ఆరోగ్యశ్రీ పథకం ను 5 లక్షల నుండి 10 లక్షల వరకు పెంచామని అన్నారు. పార్టీలకు అతీతంగా ప్రతీ పేదవారికి సంక్షేమ పథకాలు అందజేయడమే తమ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం గత ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని దశల వారీగా అమలు చేస్తున్నామని,పేదల సంక్షేమమే ధ్యేయంగా తెలంగాణ రాష్ట్ర సర్కార్ పని చేస్తోందని,ఇది పేదల ప్రభుత్వమన్నారు. ఇందిరమ్మ ఇండ్లు, రైతు రుణమాఫీ, రైతు భరోస, సన్న వడ్లకు 500 బోనస్,200 యూనిట్ల ఉచిత విద్యుత్, తదితర సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామన్నారు.

గత ప్రభుత్వం పదేళ్లు అధికారంలో ఉన్న టిఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదని విమర్శించారు. పేదలకు సంక్షేమం కోసం అమలు చేస్తున్న పథకాలకు రాజకీయాలకతీతంగా మద్దతు పలకాలని కోరారు..

వర్ధన్నపేట నియోజకవర్గ పరిధి లోని సుధీర ప్రాంతాల నుంచి నా దగ్గరికి డబ్బులు ఖర్చు రాకుండా మీకు ఏ సమస్య ఉన్న టోల్ ఫ్రీ నెంబర్ 8096107107 నెంబర్ కి ఫోన్ చేసి సమస్యను పరిష్కరించుకోవాలని విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమంలో 01, 02, 03, 14, 43, డివిజన్ల పరిధిలో ప్రజా ప్రతినిధులు, డివిజన్ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు....


## రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిది. అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని పరిరక్షించు కోవాలంటూ జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ ఈ యాత్ర ఒక్క లక్ష్యం

నమస్తే హైదరాబాద్ : వర్ధన్నపేట నియోజకవర్గం పర్వతగిరి మండలంలో రాజ్యంగ పరిరక్షణ లో భాగంగా జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ నినాదాన్ని ప్రజల్లోకి తీసుకెళ్ళాలనే ఉద్దేశంతో మరియు అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని పరిరక్షించు కోవాలంటూ జై బాపు, జై భీమ్, జై సంవీదాన్ పాదయాత్ర నిర్వహించారు. ఈ పాదయాత్రకు ముఖ్య అతిథిలుగా వరంగల్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ఎర్రబెల్లి స్వర్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎర్రబెల్లి స్వర్ణ మాట్లాడుతూ..:-గత పదేళ్లకు పైగా దేశాన్ని పాలిస్తున్న బీజేపీ రాజ్యంగాన్నీ అవమానపరుస్తూ రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బ తీస్తూ అప్రజాస్వామ్య పాలన సాగిస్తుంది,ప్రజల సమాన హక్కులు,సమ న్యాయం కల్పించాల్సిన పాలకులు రాజ్యాంగ%శీ% ఇచ్చిన స్వేచ్ఛను కాలరాస్తూన్న తీరు తీవ్ర ఆక్షేపనియంగా ఉంది ఇలాంటి తరుణంలో రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి మీద ఉందని అన్నారు. రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ గారి ఆలోచనలను కాపాడుకుంటూ జై బాపు,జై భీమ్,జై సంవీదాన్ నినాదంతో ఉద్యమిద్దామని తెలియజేశారు. ఈ కార్యక్రమం లో కిసాన్ సెల్ అధ్యక్షులు బొంపల్లి దేవేందర్రావు, పర్వతగిరి మండల అధ్యక్షులు జాటోత్ శ్రీనివాస్ నాయక్, మండల కోఆర్డినేటర్ సంతోష్ కుమార్ , చౌటపల్లి సొసైటీ చైర్మన్ గొర్రె దేవేందర్, డైరెక్టర్లు గోపాల్ రావు, ఆగయ్య, మహిళా అధ్యక్షులు మాసాని సువర్ణ, ఎస్సీ సెల్ కన్వీనర్ నరకోట రవీందర్, గ్రామ పార్టీ అధ్యక్షులు దేవేందర్, నాగార్జున, పాషా, రామారావు, గడ్డం జనార్ధన్, కుమార్ రావు, చందర్రావు మాజీ ఎంపిటిసి, మహ్మద్ అలీ, మాజీ సర్పంచ్ వెంకటరావు, గోపానపల్లి దేవస్థానం చైర్మన్ రాధిక రాజు, డైరెక్టర్లు గోపికృష్ణ, సీనియర్ నాయకులు పాషా కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల అధ్యక్షులు ఇందిరమ్మ కమిటీ సభ్యులు 6 గ్రామాల కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




# పార్టీ మీటింగ్ కి డబ్బులు ఇవ్వాలని బెదిరింపులకు గురి చేస్తున్న ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి...

## గ్రానైట్ క్వారీ యజమాని కట్ట మనోజ్ రెడ్డి ని బండబూతులు తిడుతూ భయభ్రాంతులకు గురి చేస్తున్న ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి...



తేది: 21-04-2025


శ్రీయుత గౌరవనీయులైన యస్.హెచ్.ఓ., సుబేదారి పోలీస్ స్టేషన్ గారికి

అయ్యా!

విషయము:- శ్రీ పాడి కౌశిక్ రెడ్డి, యం.ఎల్.ఎ. గారి బెదిరింపులు, దౌర్జన్యం – అక్రమంగా డబ్బుల డిమాండ్ - భూతులు - ప్రాణ భయం - విచారణ – చర్య నిమిత్తం.

Received on 21/04/2025 at 2100 hrs
As per the contents of above petition I registered a case in Cr no-252/2025 U/s 308(2),308(4),352 BNS and took up the investigation
SIP Subedari PS.

ఇట్లు
మీ విధేయురాలు,
K. ఉమాదేవి
(శ్రీమతి కట్టా ఉమాదేవి)
భర్త: మనోజ్ రెడ్డి



FIRST INFORMATION REPORT
(Under section 173 and 176 BNSS)
T.S.P.M. Orders 470,500

1. District Warangal P.S. Subedari Year 2025 FIR No. 252/2025 Date 21-04-2025
2. Acts & Section(s): 308(2),308(4),352 BNS,
3. a) Occurrence of Offence: Day Friday Date & Time From
Date & Time To Prior To 18-04-2025 13:00:00 Time Period
b) Information Received at P.S.: Date & Time 21-04-2025 21:00
General Diary Reference: Entry No 21 Date & Time 21-04-2025 21:00
4. Type of Information: Written
5. Place of Occurrence:
a) Distance and Direction From P.S.: 2KM, West Beat No.
b) Address Place Excise Colony Area/Mandal Hanamkonda Street/Village Excise Colony
City/District Warangal State Telangana PIN
c) In case, outside the limit of this Police Station, then
Name of P.S. District
6. Complainant / Informant:
a) Name Umadevi Katta
b) Father's /Husband's Name Manoj Reddy
c) Date/Year of Birth Age 54 Years
d) Nationality India e) Caste Reddy
f) Passport No Date of Issue Place of Issue
g) Occupation Housewife Mobile No. 9959513366
h) Address House No 2-7-741 Area/Mandal Hanamkonda Street/Village Excise Colony
City/District Hanumakonda State TELANGANA PIN
7. Details of known/suspected/unknown accused with full particulars:
Serial No : 1
a) Name Koushik Reddy Padi
b) Father's /Husband's Name
c) Occupation Politicians d) Caste Reddy e) Gender Male
f) Age Nationality India
g) Address
House No Street/Village Area/Mandal
City/District State PIN
h) Phone(Off) Phone(Resi) Cell No

నమస్తే హైదరాబాద్ : గత అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచిన హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి గ్రెనేట్ వారి యజమాని బెదిరింపులకు గురిచేసి 25 లక్షల రూపాయలు తీసుకోగా మళ్లీ గత రెండు రోజుల క్రితం పాడి కౌశిక్ రెడ్డి మరల ఫోన్ చేసి నా హుజురాబాద్ నియోజకవర్గం లోని వంగపెల్లి గ్రామంలో నీ క్వారీ నడవాలంటే 50 లక్షలు రూ.. తీసుకొని రావాలని బండ బూతులు తిడుతూ తీవ్ర భయభ్రాంతులకు గురిచేస్తూ చంపుతానని బెదిరిస్తున్న ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఒక ఎమ్మెల్యే అయ్యుండి ఇలాంటి నీచమైన పని చేయడానికి నీకు సిగ్గు అనిపిస్తే లేదా అన్నారు... క్వారీ యజమాని కట్ట మనోజ్ రెడ్డి భయభ్రాంతులకు గురిచేస్తూ మీ బిఆర్ఎస్ రజవోత్సవ సభ కోసం డబ్బులు డిమాండ్ చేస్తున్నాడని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ఆశ్రయించగా వారు వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయమని సూచించడంతో గ్రానైట్ యజమాని కట్ట మనోజ్ రెడ్డి వారి సతీమణితో వెళ్లి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా సిఐ పలు సెక్షన్ల కింద ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి మీద కేసులు పెట్టడం జరిగింది.క్వారీ యజమాని కట్ట మనోజ్ రెడ్డి మరియు వారి సతీమణి మాట్లాడుతూ పాడి కౌశిక్ రెడ్డి తో మా కుటుంబానికి ప్రాణహాని ఉంది అని దయచేసి మాకు ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి నుంచి రక్షణ కల్పిస్తూ అతని మీద చట్టపరంగా చర్యలు తీసుకోవాలని మాకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు....

## నిరుపేద కుటుంబానికి అంతిమ యాత్ర సంస్కారాల నిమిత్తం విరాళ మందించిన అమరావతి బ్రాండ్ అంబాసిడర్ అంబుల వైష్ణవి




**నమస్తే హైదరాబాద్ :** ::: నిరుపేద కుటుంబానికి అంతిమ యాత్ర సంస్కారాల నిమిత్తం విరాళ మందించిన అమరావతి బ్రాండ్ అంబాసిడర్ అంబుల వైష్ణవి డాక్టర్ మనోజ్ ముదినేపల్లి మండలంలోని సంఘర్షణపుర గ్రామంలో నివసిస్తున్న రేమల్లె డేవిడ్ రాజు భార్య రోజనమ్మ గత కొంతకాలంగా కాలి బొముకలు దెబ్బతిని అనారోగ్యంతో మంచం లోనే ఉంటూ మరణించిన వార్త తెలిసి అమరావతి బ్రాండ్ అంబాసిడర్ అంబుల వైష్ణవి తన తండ్రి మనోజ్ ద్వారా 5000 రూపాయలు అంతిమ యాత్ర ఖర్చులు నిమిత్తం ఇచ్చి రోజమ్మ పార్దివ దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు

## ప్రకాశం జిల్లా, గిద్దలూరు ప్రభుత్వ ఆసుపత్రి మొదటి అంతస్తు పై నుండి దూకి ఆత్మహత్య చేసుకున్న సాయికుమార్(63).



**నమస్తే హైదరాబాద్ : .** మృతుడు సాధువుగా ఉంటూ బిక్షాటన చేసుకునేవాడు. ఇతని స్వస్థలం బెంగళూరు
రెండు రోజుల క్రితం ఆటో తగిలిందని ఆసుపత్రిలో చేరిన మృతుడు.
తనకు ఆరోగ్యం బాగలేదని ఆత్మహత్య చేసుకుంటానని తోటి రోగులతో చెప్పి ఆసుపత్రి పైనుండి దూకి ఆత్మహత్య చేసుకున్న సాయికుమార్.....

## మాచవరంలో సచివాలయం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వర రావు



**నమస్తే హైదరాబాద్ :** మండల పరిధిలోని మాచవరం గ్రామంలో ఉన్న సచివాలయం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రము లను మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సిబ్బంది ఆయన హాజరును పరిశీలించారు. ప్రజా సమస్యల పై తక్షణమే స్పందించాలని, ప్రజా సంక్షేమమే పరమావధిగా ఉద్యోగులు పని చేయాలని, సమయపాలన విధిగా పాటించాలని , ఆయా శాఖల సిబ్బందికి సూచించారు. అనంతరం సచివాలయ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బందితో ఆయన సమీక్ష నిర్వహించారు

## తహసిల్దార్ సీతామాలక్ష్మికి స్వల్ప అస్వస్థత

**నమస్తే హైదరాబాద్ :** తహసిల్దార్ సీతామహాలక్ష్మి విధులలో ఉండగా మంగళవారం స్వల్ప అస్వస్థతకు గురియ్యారు. వెంటనే సిబ్బంది స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య చికిత్స అందించారు.




## పోషణ పక్వాడ ముగింపు కార్యక్రమం

**నమస్తే హైదరాబాద్ :** పోకూరి మాల్యాద్రి ,మండలం శాఖవరం గ్రామంలోనీ పౌష్టికాహార ముగింపు కార్యక్రమం సీడీపీఓ శర్మిష్ట సూచనల మేరకు సూపెర్వైజర్ సునీత ఆధ్వర్యంలో మంగళవారంజరిగి%శీ%ది . ఈ కార్యక్రమంలో భాగంగా పోషణ విలువలు కలిగిన ఆహారం తీసుకోవటం వలన కలుగు లాబాల గురించి గర్భవతులకి, భాలింతలకి, చిన్నారుల తల్లులకి తెలియజేస్తూ, గర్భ వతులకి 1000 డేస్ కేర్ గురించి తెలియచేస్తూ పోషణ ట్రాకర్ యాప్ లో ఎప్పటికప్పుడు వివరాలను నమోదు చేసుకుంటూ బరువు తక్కువ, చిల్డ్రన్స్ ను గుర్తించి వారికి తగిన పోషకాహారం అందేలాగా చూడాలని అన్నారు. చిల్డ్రన్స్ ను గుర్తించి వారి జీవన శైలి లో మార్పు తీసుకొచ్చే విధంగా వారి తల్లులకి తగు సూచనలు, సలహాలు ఇవ్వడం జరిగినది అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందించే పోషకాహారం గురించి చిన్న పిల్లల తల్లులకి తెలియచేయాలన్నారు. ఈ కార్యక్రమం లో సూపెర్వైజర్ సునీత , అంగన్వాడీ వర్కర్స్ మమత, రంగమ్మ, పద్మ స్కూల్ , హెచ్ ఎం శ్రీనివాసులు గ్రామస్థులు పాల్గొన్నారు.

## పోషణ పక్వాడ కార్యక్రమాలు

**నమస్తే హైదరాబాద్ :** ప్రాజెక్టు ఏ సెక్టార్ లోని మోతాదువారి పాలెం అంగనవాడి కేంద్రంలో సిడిపిఓ ఆదేశాల మేరకు పోషణ పక్వాడ ముగింపు కార్యక్రమాలు మంగళవారం జరిగాయి. ఈ కార్యక్రమంలో భాగంగా ఒబేసిటీ లో అంటే ఉండవలసిన బరువు కంటే ఎక్కువ బరువు ఉన్న పిల్లలను గుర్తించి వారి జీవన శైలి లో మార్పులు తీసుకు రావాలని మంచి పోషకాహారం పిల్లలకు అందించాలని కోరారు .తల్లులకు చిరు ధాన్యాల ప్రదర్శనల ద్వారా గర్భవతు లకు బాలింతలకు 7నెల నుండి 3సం పిల్లల తల్లులకు సూపర్ వైజర్ షకీలా బేగం అవగాహన కల్పించారు. ప్రతిజ్ఞ చేసి ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సెక్టార్ లోని 30మంది అంగన్వాడీ కార్యకర్తలు అందరూ హాజరయ్యారు.




# దళితుల గ్రామ బహిష్కరణ న్యాయమా...

- డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ నొక్కి వక్కణించిన సనాతన ధర్మంలో భాగంగానే బహిష్కరించారా....?
- మను ధర్మ శాస్త్రం అమలు పవన్ కళ్యాణ్ నియోజకవర్గంలోనే మొదలు పెట్టారా...

### దళిత బహుజన పార్టీ జిల్లా అధ్యక్షుడ షేక్ జిలానీ..

**నమస్తే హైదరాబాద్ :**
చీరాల:మనిషిని మనిషిగా చూడలేని సమాజంలో నేటి స్వతంత్రభారతం ఉందని డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్
నియోజకవర్గంలోనే ఇటువంటి పరిస్థితులు ఉంటె రాష్ట్రంలో దళితుల పరిస్థితి ఏమిటని దళిత బహుజన పార్టీ జిల్లా అధ్యక్షుడు షేక్ జిలానీ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు ..డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ నేతృత్వం వహిస్తున్న
పిఠాపురంలో న్యాయం చేయమని అడిగిన దళితులను గ్రామ బహిష్కరణ చేసిన అగ్ర వర్ణాలను చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ దళిత బహుజన పార్టీ ఆద్వర్యంలో
చీరాల మండల తహసీల్దారు కార్యాలయంలో వినతి పత్రం అందించారు ..
ఈ కార్యక్రమంలో షేక్ జిలానీ మాట్లాడుతూ ఆధునిక భారత రాజ్యాంగం దేశంలోని ప్రతి పౌరుడికి సమాన అవకాశాల హక్కులు కల్పిస్తే సనాతన ధర్మం పటిస్తానని చెప్పిన పవన్ కళ్యాణ్ దళితులపై గ్రామ బహిష్కరణకు ఒకరకంగా కారకుడయ్యాడని అన్నారు..
ప్రజల మాన ప్రాణాలను రక్షించాల్సిన ప్రభుత్వం అధికారులు నేటికీ గ్రామాలలో బహిష్కరణలు జరుగుతుంటే ఏం చేస్తున్నారని ధ్వజమెత్తారు..
డిప్యూటీ సిఎం ఇలాఖలోనే ఇటువంటి అమానవీయ ఘటనలు జరిగితే రాష్ట్రంలోని ప్రజల పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు..
దేశం మొత్తం పిఠాపురం వైపు తిరిగేలా చేస్తానని చెప్పిన పవన్ కళ్యాణ్ దళితుల గ్రామ బహిష్కరణతో నిజం చేశారని అన్నారు..
కుల రాజకీయాలు పక్కన పెట్టీ రాష్ట్రంలో నిరుద్యోగితా, ఉపాధి అవకాశాల





కల్పన పై ప్రభుత్వం దృష్టి సారించాలని అన్నారు..
పిఠాపురంలో దళితుల గ్రామ బహిష్కరణ కు కారణమైన దుండగులపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు...


## పరుచూరి నాని ఆధ్వర్యంలో చంద్రబాబు పుట్టినరోజు వేడుకలు

**నమస్తే హైదరాబాద్ :** తెలుగుదేశం పార్టీ అధినేత రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు 75 వ జన్మదిన వేడుకలు పెదకూరపాడు మండలం బుచ్చిపాలెం గ్రామంలో నియోజకవర్గ తెదేపా యువ నాయకులు పరుచూరి నాని ఆధ్వర్యంలో ఘనంగా ఆదివారం సాయంత్రం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా భాష్యం సంస్థల అధినేత భాష్యం రామకృష్ణ పాల్గొన్నారు, ఈ సందర్భంగా భాష్యం రామకృష్ణ మాట్లాడుతూ సమకాలీన భారత రాజకీయాల్లో గొప్ప మేధావి 75 సంవత్సరాల జీవిత ప్రస్థానం 46 సంవత్సరాల రాజకీయ ప్రస్థానం ఆయన సొంతమని ఈనాటి భారత రాజకీయాలలోనే ఎన్నదగిన వ్యక్తిగా సుదీర్ఘమైన అనుభవశాలిగా సుదీర్ఘ కాలం ప్రజల్లో మమేకమైన వ్యక్తిగా చరిత్రలో చంద్రబాబు నిలిచిపోయారన్నారు ఆయన జీవితంలో ఎన్నో ఎత్తుపల్లాలు చూశారని రాబోయే పదేళ్లపాటు ఆయననే ముఖ్యమంత్రిగా స్థిరపరచుకోగలిగితే మన పిల్లల భవిష్యత్తు బాగుంటుందని భాష్యం రామకృష్ణ అన్నారు ప్రపంచంలో తెలుగువారు ఎక్కడ ఉన్నా గర్వంగా తల ఎత్తుకొని ఉన్నారంటే దానికి నిదర్శనం అన్న ఎన్టీఆర్ చంద్రబాబు దానికి కారణం అని తెలిపారు భగవంతుడు చంద్రబాబుకు ఆయురారోగ్యాలు దయచేయాలని భాష్యం రామకృష్ణ అన్నారు పరుచూరి నాని మాట్లాడుతూ మా ఆహ్వానం మేరకు పిలవంగానే వచ్చినటువంటి భాష్యం రామకృష్ణ గారికి ప్రత్యేక కృతజ్ఞతలు గ్రామ ప్రజల తరపున తెలుపుతున్నామన్నారు ఈ కార్యక్రమంలో పెదకూరపాడు మండల తెదేపా సీనియర్ నాయకులు బెల్లంకొండ గోపాలరావు, మద్దినేని సత్యనారాయణ, పరుచూరి నాని, కాప్రా వీర సింహం పద్మజ, లక్ష్మీనారాయణ, నాదెండ్ల కల్పన, నెల్లూరు మల్లికార్జున్ గ్రామ నాయకులు కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు





# కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయం నందు ధరిత్రి దినోత్సవ వేడుకలు





**నమస్తే హైదరాబాద్ :**
చీరాల : భూమిని కాపాడుకునే ఉమ్మడి బాధ్యత మన అందరి పైన ఉందని బాపట్ల జిల్లా నేషనల్ గ్రీన్ కోర్ కోఆర్డినేటర్ పవని భాను చంద్ర మూర్తి పేర్కొన్నారు ప్రపంచ ధరిత్రి దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి ఒంగోలు వారి సహకారంతో ప్రొటెక్ట్ సంస్థ ఆధ్వర్యంలో చీరాలలోని కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయం నందు ధరిత్రి దినోత్సవ వేడుకలు మంగళవారం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న భాను మాట్లాడుతూ

జీవమున్న ఏకైక గ్రహం భూమి అని మానవుని అవసరాలను తీర్చడానికే సహజ వనరులు ఉన్నాయని అవసరానికి మించి వాడకం వల్ల అన్ని అనర్థాలేనని పేర్కొన్నారు.వనరులను పొదుపుగా వాడుకోవడమే కాకుండా పర్యావరణహిత జీవనశైలితో అందరూ భూమిని కాపాడుకోవాల్సి ఉందని అన్నారు.

రకరకాల కాలుష్యాలు పెరిగిపోవడం వలన క్యాన్సర్ లాంటి ప్రమాదకర వ్యాధులు మరింత ప్రబలుతున్నాయని భావితరాల వారు మరిన్ని సమస్యలను ఎదుర్కోవలసి ఉంటుందని ఆందోళన వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా వ్యాసరచన పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ప్రొటెక్ట్ సంస్థ కార్యదర్శి శవనం చంద్రారెడ్డి,పాఠశాల ఇన్చార్జి గోవర్ధనమ్మ శారద, విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు

# దళితులను సాంఘిక బహిష్కరణకు పాల్పడిన వారిని వెంటనే అరెస్టు చేయాలి

## జాతీయ మానవ హక్కుల పరిరక్షణ కమిషన్ సంస్థ నేషనల్ చైర్మన్ -ఆర్ కె .కంబగిరి స్వామి



**నమస్తే హైదరాబాద్ :** ఉపముఖ్యమంత్రి నియోజకవర్గంలో దళితులను సాంఘిక బహిష్కరణకు పాల్పడిన వారిని వెంటనే అరెస్టు చేయాలని జాతీయ మానవ హక్కుల పరిరక్షణ కమిషన్ సంస్థ చైర్మన్ ఆర్ కె .కంబగిరి స్వామి డిమాండ్ చేసినారు సోమవారం కొలిమిగుండ్ల లోని ఎస్సీ కమ్యూనిటీ హాల్ నందు ఆయన మాట్లాడుతూ కాకినాడ జిల్లా పిఠాపురం మండలం మల్లం గ్రామంలో దళితులను పాలకులు పెత్తందారులు కలసి దళితులకు. కిరాణా దుకాణాలలో నిత్యవసర సరుకులు విక్రయించరాదని హోటల్లో టిఫిను కి ఇవ్వరాదని పాల కేంద్రాల్లో పాలు కూడా ఇవ్వరాదని పెతందారులు నిర్వహించడం సిగ్గుచేటు అన్నారు ఈనెల 16న గ్రామానికి చెందిన దళిత యువకుడు పుల్లపు సురేష్ అదే గ్రామానికి చెందిన వెలిశెట్టి జల్లి బాబు ఇంటిలో కరెంట్ వైరింగ్ చేస్తూ విద్యుత్ ఘాతానికి గురై మృతి చెందగా మృతి చెందిన సురేష్ కుటుంబాన్ని ఆదుకోవాలని గ్రామంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద శాంతియుతంగా ధర్నా చేయటం నేరమా మృతుని కుటుంబానికి న్యాయం చేయకపోగా గ్రామంలోని దళితులందరినీ సాంఘిక బహిష్కరణకు గురిచేసిన వారందరిని వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్. చేస్తూ పిఠాపురం ఎమ్మెల్యే మరియు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పంచాయతీరాజ్ శాఖ మంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ వెంటనే మరియు రాష్ట్ర ఎస్సీ కమిషన్ కాకినాడ జిల్లా కలెక్టర్ సాంఘిక సంక్షేమ శాఖ అధికారులు మల్లం గ్రామంలో పర్యటించి పర్యవేక్షించి దళితులకు అండగా నిలిచి నిందితులను అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని బాధితులకు న్యాయం చేయాలని రాష్ట్రంలో దళితులపై ఇలాంటి సంఘటనలు జరగకుండా కఠిన చర్యలు తీసుకోవాలని ఆర్ కె .కంబగిరి స్వామి డిమాండ్ చేశారు

# పర్యావరణ ప్రాముఖ్యత.. పరిశుభ్రతపై అవగాహన





**నమస్తే హైదరాబాద్ :** ప్రతి సంవత్సరం ఏప్రిల్ 22వ తేదీ ప్రపంచ దరిద్ర దినోత్సవం సందర్భంగా పామూరు మండలంలోని నర్రమారెళ్ళ ప్రాథమికోన్నత పాఠశాల ఉపాధ్యాయులు ఆధ్వర్యంలో మంగళవారం విద్యార్థులుతో కలసి గ్రామం లో పర్యావరణం ప్రాముఖ్యత... పరిశుభ్రత,గుడ్డ సంచుల వాడకం, చెట్ల పెంపకం గురించి,వాటి వల్ల కలిగే ఉపయోగాలు గురించి అవగాహన కల్పించారు . తరువాత గ్రామం లోనీ అంగన్వాడీ కేంద్రానికి వెళ్లి కార్యకర్త తో బడి వీడు గల పిల్లలను గుర్తించడం జరిగింది. అనంతరం తల్లిదండ్రుల తో మాట్లాడి విద్యార్థులకు ప్రభుత్వం కల్పించే సౌకర్యాలు,సదుపాయాల గురించి వివరించడం జరిగింది. తల్లి కి వందందనం మే నెల లో అమలు పరుస్తారని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు . మహబూబ్ బాషా, ఉపాధ్యాయులు తోట.రమేష్, ఎస్ వి ప్రసాద్, ఎన్ నీరజ., కె సుజాత, బి.కోటేశ్వరరావు, ఇ వెంకటేశ్వర్లు, డి.నాగేశ్వరరావు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# మానవతా స్వచ్ఛంద సేవ సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థినులకు నగదు అందజేత

## మానవత స్వచ్ఛంద సేవ సంస్థ సేవలను అభినందించిన ప్రిన్సిపాల్.. కె సజన



**నమస్తే హైదరాబాద్ :** పామురు పట్టణంలో వెలసినటువంటి మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ఎన్నో కార్యక్రమాలలో సహకారం అందించిన విషయం తెలిసినదె , మంగళవారం పామూరు పట్టణంలోని కస్తూరిబా విశ్వవిద్యాలయంలోని సీనియర్ ఇంటర్మీడియట్ ఫలితాలలో జిల్లా ఫస్ట్ వచ్చిన ఎంపీసీ విద్యార్థిని టీ.శ్రీదేవి(960) కి 4000/- నగదు ను జిల్లా సెకెండ్ వచ్చిన డి హేమశ్రీ (952) కి 3000/- నగదును మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా చదువు లో ప్రోత్సాహం అందించుటకు నగదు బహుమతి ప్రధానం మానవతా చైర్మన్ కె.రామిరెడ్డి మానవతా అధ్యక్షులు ఏం. ముసలయ్య నా చేతుల మీదుగా అందించారు.అదే విధంగా సీనియర్ ఇంటర్ ఎంపీసీ గ్రూప్ లో 903 మార్కులు పొందిన ఏం. మాధురి కి ఆర్థిక కార్యదర్శి టీ. రమేష్ సంస్థ తరపున 1000/ - అందించడం జరిగింది. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ కె సజన మాట్లాడుతూ కళాశాలలో చదివె విద్యార్థులకు మానవత సేవా సంస్థ ప్రోత్సాహ నగదు అందించటం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు టీ.వెంకటేశ్వరరావు, వి వెంకటేశ్వర రెడ్డి, పి తిరుపతి రెడ్డి, వై వెంకటసుబ్బయ్య విద్యార్థినుల తల్లిదండ్రులు మరియు టీచింగ్ స్టాఫ్,నాన్ టీచింగ్ స్టాఫ్ పాల్గొన్నారు.

# అన్నా రాంబాబు అవసరం ఇపుడు కనిపిస్తోంది వైసీపీ నాయకులు

## సయ్యద్ గౌస్ మోహిద్దీన్,





**నమస్తే హైదరాబాద్ :**
మార్కాపురం నియోజకవర్గ ప్రజలకు మాజీ ఎమ్మెల్యే అన్నా రాంబాబు అవసరం ఇపుడు కనిపిస్తోందని, ఆయన ఓటమి వల్ల జరిగిన నష్టం కూడా ఇపుడు తెలిసోస్తోందని వైసీపీ మైనార్టీ విభాగం రాష్ట్ర కార్యదర్శి సయ్యద్ గౌస్ మోహిద్దీన్ అన్నారు. ఎన్నికలు ఎపుడొచ్చినా మార్కాపురం ఎమ్మెల్యే అన్నా రాంబాబ్బుయేనని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వ నిధులు లేకున్నా మార్కాపురం పట్టణంలో షాదీ ఖానా పైకప్పు సొంత నిధులతో నిర్మించిన అన్నా రాంబాబు పేద ముస్లింలకు నీడనిచ్చారని ఆయన కొనియాడారు. మార్కాపురం పట్టణంలో జరిగిన ఓ తిర్నాలలో అన్నా రాంబాబు గారి సారథ్యంలో వైసీపీ నేతలు, కార్యకర్తలు మజ్జిగా, మంచి నీళ్ల ప్యాకేట్లు ప్రజలకు ఉచితంగా అందించారు. ఇలాంటి సేవా కార్యక్రమాలతో నిత్యం ప్రజల్లో ఉండే సేవకుడు అన్నా రాంబాబు అని సయ్యద్ గౌస్ మోహిద్దీన్ కొనియాడారు. గత ఎన్నికల్లో అన్నా రాంబాబు ను ఎమ్మెల్యేగా ఎందుకు ఎన్నుకోలేకపోయాము అన్న మనోవేదన ప్రజల్లో కనిపిస్తోందన్నారు. మరోసారి ఎన్నికలు వస్తే కచ్చితంగా అన్నా రాంబాబును గెలిపించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని ఆయన తెలిపారు. ఇలాంటి ప్రజా సేవకుడిని ఎమ్మెల్యేగా ఎన్నుకొంటేనే మార్కాపురం నియోజకవర్గం ఎంతో పురోగతి సాధిస్తుందని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వ నిధులు ఆశించకుండా తన సొంత నిధులతో ప్రజలకు సేవా చేసే మనస్తత్వం అన్నా రాంబాబుది అని ఆయన పేర్కొన్నారు.....

# బోత్తల పాలెం అంగన్వాడి కేంద్రంలో ఈసీసీ డే కార్యక్రమం

**నమస్తే హైదరాబాద్ :**
నేడు సూర్యాపేట జిల్లా పాలకవీడు మండలం బోత్తల పాలెం అంగన్వాడి 1 ,2 కేంద్రాల్లో ఈసీసీ డే అంగన్వాడి సెంటర్ల నందు ఏర్పాటు చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ఎంఈఓ ఇంజమూరి కాటయ్య ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్వాడి పిల్లలు ఆణిముత్యాలని ముఖ్యంగా 03 నుండి04 సంవత్సరాల పిల్లలకు ఎల్ కే జి 4నుండి 5 సంవత్సరాల పిల్లలకి యూకేజీ వీటితోపాటు సామాజికమైన విలువలు నూతన జాతీయ విద్యా విధానం వారికి సంబంధించిన ప్రీస్కూల్ మెటీరియల్, వర్క్ బుక్స్, ఆట వస్తువులు అన్ని దృష్టిలో ఉంచుకొని వారికి కావలసిన మౌలిక వసతులు, ఇంగ్లీష్ అక్షరాలు పెగ్ బోర్డ్స్ వారి చిన్న కండరం అభివృద్ధికి పూసలు గుచ్చటం, వారి యొక్క పెద్ద కండరం అభివృద్ధికి ఆటలు మాట పాట కథ శాస్త్రీయ పరిజ్ఞానం, పూర్వ గణిత భావనలు మంచి అలవాట్లు అన్ని అంగన్వాడి సెంటర్లో నేర్పించి 06 సంవత్సరాల పిల్లలను ప్రైమరీ స్కూలుకు సిద్ధం చేసి పంపిస్తున్నాము అని వీటితోపాటు వారికి సమతుల్యమైన భోజనము, పరిశుభ్రత పెద్దలతో ఎలా ఉండాలి అన్ని నేర్పిస్తారు కావున మీరందరూ ప్రైవేట్ పాఠశాలలకు పంపించకండి వారు మీ పిల్లలను ఇన్ని సదుపాయాలు కల్పించి మెరుగైన బరువులు, మెరుగైన విద్య, మెరుగైన వైద్యం అన్ని సదుపాయాలు ఉన్న అంగన్వాడి సెంటర్ లో ఉన్నాయి కావున మీరందరూ అంగన్వాడి సెంటర్లకు మీ పిల్లలను పంపించాలని మా యొక్క విన్నపం అన్నారు, మెరుగైన సమాజాన్ని ఏర్పాటు చేయటం ఐసిడిఎస్ యొక్క ముఖ్య ఉద్దేశం అని అన్నారు, ఇట్టి గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమంలో పాల్గొన్నవారు ఎంఈఓ ఇంజమూరి కాటయ్య, ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ రెడ్డి, శేఖర్, ఉపాధ్యాయులు శ్రీనివాస్, అంగన్వాడి టీచర్లు డి జానకమ్మ, ఎస్ ప్రేమాలత, ఆయా యల్లమ్మ పిల్లల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు





# సినిమా



## మొదటి రోజే రివ్యూస్ పై నాని రియాక్షన్..

న్యాచురల్ స్టార్ నాని ప్రస్తుతం హిట్ 3 మూవీ ప్రమోషన్లలో బిజీగా ఉన్న సంగతి తెలిసిందే. హిట్ సిరీస్ లో భాగంగా వస్తోన్న ఈ మూడో చిత్రానికి డైరెక్టర్ శైలేశ్ కొలను దర్శకత్వం వహిస్తున్నారు. ఇందులో నాని జోడిగా కేజీఎఫ్ బ్యూటీ శ్రీనిధి శెట్టి కథానాయికగా నటిస్తుంది. ఇటీవల విడుదలైన హిట్ 3 మూవీ ట్రైలర్ సినిమాపై అంచనాలు పెంచేసింది. అంతేకాకుండా యూట్యూబ్ లో రికార్డులు సృష్టిస్తూ దూసుకెళ్తుంది హిట్ 3 ట్రైలర్. ఇక ఇప్పటివరకు ఎప్పుడూ కనిపించని వయోలెన్స్ పాత్రలో నాని కనిపించనున్నారు. దీంతో ఈ సినిమా చూసేందుకు అడియన్స్ ఎంతో ఆసక్తిగా వెయిట్ చేస్తున్నారు. ప్రస్తుతం ఈ మూవీ ప్రమోషన్లలో పాల్గొన్న నాని మొదటి రివ్యూస్ గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. విడుదల రోజే రివ్యూలు ఇవ్వడం వల్ల సినిమాలపై ప్రభావం ఉంటుందని గత కొద్ది రోజులుగా టాలీవుడ్ లో చర్చ జరుగుతున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే నాని మాట్లాడుతూ.. "రివ్యూస్ ఎందుకు ఆగాలి.. ? ఎందుకు ఆపాలి.. ఎవర్ని ఆపాలి.. ఎవరినీ ఆపరేలు.. నాకు నచ్చలేదు అనండి ఒకే.. కానీ సినిమా ఆడదు అని ముందే చెప్పకండి. సినిమా డిజాస్టర్ అని ఒక్కరోజులో ఎలా చెప్తారు. సినిమా విడుదలైనా పది రోజులైనా ఎవరూ చూడకపోతే అప్పుడు చెప్పండి డిజాస్టర్ అని.. ఫస్ట్ డే మార్నింగ్ షోకే ఎలా డిసైడ్ చేస్తారు.. వ్యక్తిగతంగా సినిమాపై అభిప్రాయం ఎలా చెప్పినా.. మీడియా ప్రొఫెషనల్స్ ఇలా చేయడం కరెక్ట్ కాదు అనేది నా అభిప్రాయం" అని అన్నారు. "నా సినిమా విషయంలోనే ఇలాంటివి జరగలేదు.. కానీ అబ్బో.. తలనొప్పి వచ్చేసింది అంటూ కొన్ని సినిమాల విషంయలో కొందరు సోషల్ మీడియాలో పెట్టిన పోస్టులు చూశా.. వ్యక్తిగతంగా ఒకే గానీ%శొ%ప్రొఫెషనల్స్ ఇలా చేయడం కరెక్ట్ కాదు " అన్నారు. ఇదిలా ఉంటే హిట్ 3 చిత్రంలో నాని అర్జున్ సర్కార్ పాత్రలో కనిపించనున్నారు. ఈ చిత్రాన్ని మే 1న రిలీజ్ ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయనున్నారు.




## వామ్మో.. ఇది పండు ఆరోగ్యానికి సంజీవని! వారానికోసారి తింటే చాలు..



చాలా పండ్లలో శరీరానికి అవసరమైన పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ఆరోగ్యానికి అత్యంత ముఖ్యమైన పండ్లలో కివి ఒకటి. ఈ కివి పండు కొంచెం ఖరీదైనదే అయినా, ఆరోగ్యానికి చాలా మంచిది. రోగనిరోధక శక్తి తక్కువగా ఉన్నవారు రోజుకు ఒక కివీని తినాలంటున్నారు నిపుణులు. ఇది రోగనిరోధక శక్తిని బలోపేతం చేస్తుంది. ఈ ఖరీదైన పండు గుండెపోటు వంటి వ్యాధుల నుండి మిమ్మల్ని దూరంగా ఉంచుతుంది. కివి పండు తినడం వల్ల ఎముకలు బలపడతాయి. కివి పండు డెంగ్యూ జ్వరాన్ని నయం చేస్తుంది. కివీ పండులో పొటాషియం కంటెంట్ సమృద్ధిగా ఉంటుంది. ఇది రక్తపోటు స్థాయిలను తగ్గించడంలో సహాయపడుతుంది. ఇది స్ట్రోక్ .. టైప్-2 మధుమేహం వంటి ఇతర వ్యాధులపై కూడా సానుకూల ప్రభావాన్ని చూపుతుంది. కివిలో ప్రోటీన్-కరిగిపోయే ఎంజైమ్ ఉంది, ఇది తిన్నఆహారాన్ని చాలా వేగంగా అమైనో ఆమ్లాలుగా విభజించడంలో సహాయపడుతుంది. మలబద్ధకాన్ని నివారిస్తుంది. కివీ పండులోని డైటరీ ఫైబర్ ఎక్కువసేపు కడుపు నిండుగా ఉండటానికి సహాయపడుతుంది. అందుకే బరువు తగ్గాలనుకునే వారికి ఈ పండు అమృతం లాంటిది. కివిలో పుష్కలంగా విటమిన్ సి ఉంటుంది. ఇది చర్మానికి మంచి ఆరోగ్యం, మృదువుగా, కాంతి వంతంగా ఉండేలా చేస్తుంది. కివిలో వృద్ధాప్యం, ముడతలను నిరోధించే యాంటీఆక్సిడెంట్లు కూడా ఉన్నాయి. కివీని పచ్చిగా తినవచ్చు లేదంటే చర్మానికి పేస్ట్ గా చేసి అప్లై చేసుకోవచ్చు. చర్మాన్ని రక్షించే యాంటీ ఆక్సిడెంట్స్ కివీలో పండులో ఉన్నాయి. కివీ పండు నిద్రలేమిని పోగొడుతుంది. నిద్రపోవడానికి సహాయపడుతుంది. క్యాన్సర్ కు కారణమయ్యే జన్యుపరమైన కారకాలను నివారిస్తుంది. కేన్సర్ రావటానికి కారణమయ్యే కారకాలతో పోరాడుతుంది. కివీ పండులోని యాంటీ ఆక్సిడెంట్లు శరీరంలోని కొలెస్ట్రాల్ ను అదుపులో ఉండే లా చేస్తాయి. కంటి సంబంధిత వ్యాధులను తగ్గిస్తుంది. చూపు మెరుగుపరుస్తుంది.

## తొలిసారిగా లక్ష దాటిన బంగారం ధర..



దేశంలో బంగారం ధరలు సరికొత్త చరిత్రను లిఖించాయి. పసిడి ధరలు ఎన్నడూ లేనంత గరిష్ట స్థాయికి చేరడంతో బులియన్ మార్కెట్‌లో 24క్యారెట్ల 10గ్రాముల బంగారం ధర తొలిసారిగా లక్ష మార్కును దాటింది. పెరిగిన పసిడి ధరలు మధ్యతరగతి ప్రజలను భయపెడుతున్నాయి ప్రస్తుతం తులం బంగారం ధర లక్షా 135 రూపాయల వద్ద కొనసాగుతోంది. ఇక వెండి విషయానికొస్తే కిలో వెండి లక్షా ఒక వేయి రూపాయల వద్ద ఉంది. కొన్ని ప్రాంతాల్లో లక్షా 10 వేల వద్ద కొనసాగుతోంది. స్వచ్ఛమైన పది గ్రాముల పసిడి త్వరలో లక్షా పాతికకు వెళ్తుందని అంచనా. ఇలాంటి సమయంలో అందరికీ ఒకే ప్రశ్న. ఈ గోల్డ్ రేట్ ఎప్పుడూ పెరగడమేనా, తగ్గడం అంటూ ఉండదా అని. గతంలో ఎప్పుడైనా తగ్గి ఉంటే.. ఆ శుభసందర్భాలేంటి? ఎందుకని తగ్గింది? అసలు.. బంగారం ధర పెరగడానికి కారణాలేంటి?డాలర్ ఇండెక్స్ గత మూడు నెలల్లో 10 శాతానికి పైగా క్షీణించి 99 మార్కు దిగువకు చేరింది. దీనికి తోడు అమెరికా-చైనా మధ్య కొనసాగుతున్న వాణిజ్య యుద్ధం, ప్రపంచ ఆర్థిక వృద్ధిపై నెలకొన్న ఆందోళనలు సురక్షిత పెట్టుబడిగా బంగారానికి డిమాండ్‌ను పెంచుతున్నాయి. ఈ భౌగోళిక, ఆర్థిక అనిశ్చితి నేపథ్యంలో పెట్టుబడిదారులు, వివిధ దేశాల సెంట్రల్ బ్యాంకులు బంగారాన్ని భారీగా కొనుగోలు చేస్తున్నాయి.వివిధ దేశాల సెంట్రల్ బ్యాంకులు బంగారాన్ని కొనుగోలు చేస్తుండటం, ఈటీఎఫ్ (ఎక్స్ఛేంజ్ ట్రేడెడ్ ఫండ్) పెట్టుబడులు పెరగడం కూడా ధరల పెరుగుదలకు దోహదపడుతున్నాయి. రాబోయే పండుగల సీజన్‌లో దేశీయంగా డిమాండ్ మరింత పెరిగే అవకాశం ఉందని నిపుణులు అంచనా వేస్తున్నారు.బంగారం ధరను సాధారణంగా డాలర్‌లలో నిర్ణయిస్తారు. డాలర్ విలువ తగ్గినప్పుడు, ఇతర కరెన్సీలు కలిగిన కొనుగోలుదారులకు బంగారం చౌకగా మారుతుంది. డిమాండ్ పెరిగి ధర పెరుగుతుంది. ద్రవ్యోల్బణం పెరిగినప్పుడు, ప్రజలు తమ డబ్బు విలువను కాపాడుకోవడానికి సురక్షితమైన పెట్టుబడి మార్గాల కోసం చూస్తారు. బంగారం ద్రవ్యోల్బణానికి వ్యతిరేకంగా ఒక రక్షణగా పరిగణించబడుతుంది. కాబట్టి డిమాండ్ పెరిగి ధర పెరుగుతుంది.యుద్ధాలు, రాజకీయ అస్థిరత్వం, అంతర్జాతీయ సంబంధాలలో ఉద్రిక్తతలు ఏర్పడినప్పుడు.. పెట్టుబడిదారులు తమ పెట్టుబడుల గురించి ఆందోళన చెందుతారు. అటువంటి సమయాల్లో బంగారం ఒక సురక్షితమైన స్వర్గధామంగా మారుతుంది. దాని డిమాండ్, ధర పెరుగుతాయి.

భారత్‌లో ఎక్కువ బంగారం దిగుమతి: భారతదేశం ఎక్కువగా బంగారాన్ని దిగుమతి చేసుకుంటుంది. డాలర్‌తో పోలిస్తే రూపాయి బలహీనపడినప్పుడు, బంగారం దిగుమతి చేసుకోవడానికి ఎక్కువ రూపాయలు చెల్లించవలసి వస్తుంది. దీనివల్ల దేశీయంగా బంగారం ధరలు పెరుగుతాయి. భారతదేశంలో పండుగలు, వివాహాల సమయంలో బంగారానికి డిమాండ్ గణనీయంగా పెరుగుతుంది. ఇది కూడా ధరల పెరుగుదలకు ఒక కారణంగా చెప్పవచ్చు.

## ఈ సీజన్ పై నాకు నమ్మకం లేదు దొరా!



ఐపీఎల్ 2025 సీజన్‌లో చెన్నై సూపర్ కింగ్స్ ప్రదర్శనపై భారత మాజీ క్రికెటర్ అంబటి రాయుడు తన అభిప్రాయాన్ని బహిర్గతం చేశారు. ఆదివారం వాంఖడే స్టేడియంలో ముంబై ఇండియన్స్ చేతిలో ఓటమి పాలైన అనంతరం, చెన్నై జట్టు ఈ సీజన్‌లో తిరిగి పోటీకి వచ్చే అవకాశాలు కనపడట్లేదని ఆయన అభిప్రాయపడ్డారు. ఐదుసార్లు ఛాంపియన్‌గా నిలిచిన చెన్నై జట్టు ప్రస్తుతం పాయింట్ల పట్టికలో అట్టడుగున ఉండటం, ఈ ఓటమితో కలిసి మొత్తం ఆరో ఓటమిని నమోదు చేయడం వల్ల ప్లేఆఫ్ ఆశలు దాదాపుగా చారిత్రకంగా ముగిసిపోయినట్లయింది. ఓపెనర్ల నుండి మెరుగైన ఆరంభాన్ని పొందడంలో %జూఖ% మరోసారి విఫలమైంది, అయితే అరంగేట్ర ఆటగాడు ఆయుష్ మాత్రే 15 బంతుల్లో రెండు సిక్సర్లు, నాలుగు ఫోర్లతో 32 పరుగులు చేసి జట్టుకు కొంత ఊరటను అందించాడు. అనంతరం రవీంద్ర జడేజా, శివం దూబే అర్ధ సెంచరీలు చేసి జట్టును 176/5 స్కోరుకు చేర్చారు.అయితే ముంబై ఇండియన్స్ కేవలం 15.4 ఓవర్లలోనే లక్ష్యాన్ని ఛేదించడంలో విజయవంతమైంది. రోహిత్ శర్మ అజేయంగా 76 పరుగులు చేయగా, సూర్యకుమార్ యాదవ్ నాటౌట్‌గా 68 పరుగులు చేశాడు. ఈ పరాజయం అనంతరం జియోహాట్‌స్టార్‌లో మాట్లాడిన రాయుడు, "వాళ్లు ఇప్పటికే తదుపరి సీజన్ కోసం ఎదురు చూస్తున్నారు. యువ ఆటగాళ్లను తీర్చిదిద్దాలని, నిర్భయమైన క్రికెట్ సంస్కృతిని నెలకొల్పాలని చెన్నై ఆశిస్తోంది," అంటూ ధోనిని కూడా ఈ విషయం అంగీకరించాడని చెప్పారు. ఆయుష్ మాత్రే లాంటి ఆటగాళ్లకు ఇకపై పూర్తి అవకాశాలు లభించవచ్చని ఆయన అభిప్రాయపడ్డారు. జూఖ% ప్రదర్శనపై మరింతగా స్పందించిన రాయుడు, "మిడిల్ ఓవర్లలో దాదాపు ఏడు ఓవర్లలో కేవలం 35 పరుగులు మాత్రమే చేయడం జట్టుకు తీవ్ర నష్టం కలిగించింది. టి20 క్రికెట్ ఇప్పుడు చాలా వేగంగా మారింది. మిడిల్ ఓవర్లలో కూడా జట్లు వేగంగా స్కోర్ చేయడం అవసరం. %జూఖ%కి ఆ గేమ్‌లో తగిన ఉద్దేశ్యం కనిపించలేదు. ఒక ఆటను కోల్పోవచ్చు, కానీ పోరాడాలన్న ఉద్దేశ్యం అవసరం. మీరు స్టార్ట్ స్లోగా చేసి, చివర్లో స్పీడ్ పెంచాలని ఆశించడం సరైన వ్యూహం కాదు," అని అన్నారు. ఆ పిచ్‌పై పోటీకి కనీసం 190 పరుగులు అవసరమని, %జూఖ% అందించిన స్కోరు సరిపోలేదని కూడా రాయుడు స్పష్టం చేశారు.తదుపరి షెడ్యూల్ ప్రకారం, ముంబై ఇండియన్స్ బుధవారం సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో తలపడనుండగా, చెన్నై శుక్రవారం అదే ప్రత్యర్థిని చెన్నైలో ఎదుర్కొనునుంది. ఈ నేపథ్యంలో %జూఖ% ప్రదర్శనపై వస్తున్న విమర్శలు, యువ ఆటగాళ్లపై పెట్టిన ఆశలు, ధోనీ భవిష్యత్తు పాత్రపై చర్చలు మళ్లీ వేగం పుంజుకున్నాయి. రాయుడు వ్యాఖ్యలు ఈ సమస్యలన్నింటిపై వెలుగును ప్రసరించాయి.

Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9912580066,RNI APTEL/2012/45237..